ఈ నెల 17 నుంచి పోషణ మాసం ప్రారంభం




PCW
తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd

బుల్లెట్ బండిపై ఎస్పీతో మంత్రి సీతక్క




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 259 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- సోమవారం 15 సెప్టెంబర్ 2025

# సైన్యాన్ని ఛీకొట్టి.. జాతి వ్యతిరేకులకు జై కొట్టే కంగాళి కాంగ్రెస్: మోడీ



**అసోం పర్యటనలో బహిరంగ సభలో ఉతికేసిన ప్రధాని**

**అంగుళం భూమి కబ్జా కాకుండా చేసి తీరుతాం**

**అసామీ భూమిపుత్రులను గేలిచేయడం అనుచితం**

**డబుల్ ఇంజిన్ సర్కారుతో ఈశాన్యానికి దక్కిన మేలు**

**మంగళ్‌డోయ్, 14(పీసీడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ పార్టీ భారతీయ సైన్యానికి మద్దతు పలకడం మానివేసి, పాక్ ఉగ్రవాదులకు జై కొడుతోందని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ విమర్శించారు. ఈశాన్య రాష్ట్రాల పర్యటనలో భాగంగా ఆయన రెండో రోజు ఆదివారం అసోంలోని దార్రాంగ్ జిల్లాలోని మంగళ్‌డోయిలో ఓ కార్యక్రమంలో మాట్లాడారు. కాంగ్రెస్ వైఖరి విచిత్రంగా ఉంటోందని వ్యాఖ్యానించారు. పాకిస్థాన్ పెంచిపోషిస్తోన్న మిగతా2లో...

# ప్రపంచంలో బిజెపియే అతిపెద్ద రాజకీయ పార్టీ: నడ్డా



**విశాఖపట్నం:సెప్టెంబర్ 14(పీసీడబ్ల్యూ న్యూస్):** ప్రపంచంలో కాషాయ పార్టీ(బిజెపి)యే అతిపెద్ద రాజకీయ పార్టీ అని, ఇందులో 14 కోట్ల మంది సభ్యులున్నారని, వారిలో రెండు కోట్ల మంది క్రియాశీలకంగా ఉన్నారని బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి.నడ్డా ఆదివారం తెలిపారు. బిజెపికి లోక్‌సభలో 240 మంది సభ్యులు, దేశవ్యాప్తంగా 1500 మంది ఎంఎల్‌ఎలు, 170కిపైగా ఎంఎల్‌సిలు ఉన్నారని ఆయన అన్నారు . ఇక్కడ పార్టీ ర్యాలీలో ఆయన ప్రసంగిస్తూ ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో ఎన్‌డిఎ పాలన బాధ్యతాయుతంగా పనిచేస్తోందన్నారు. ప్రధాని మోడీ గత 11 ఏళ్లుగా ప్రభుత్వాన్ని నడుపుతున్నారన్నారు. ఆయనకు ముందున్న ప్రభుత్వాలు రాజకీయాలే చేశాయని, పనిచేయలేదని, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేదని అన్నారు. నాడు కుటుంబ రాజకీయాలు, అవినీతి, బుజ్జగింపు రాజకీయాలే నడిచాయన్నారు. బిజెపి ఇచ్చిన హామీ మేరకు ఆర్టికల్ 370ని మిగతా2లో...



## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా

**తిరుమల :సెప్టెంబర్ 14(పీసీడబ్ల్యూ న్యూస్):** లోక్ సభ స్పీకర్ ఓం ప్రకాష్ బిర్లా , రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్ నారాయణ్ సింగ్ ఆదివారం ఉదయం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయం వద్దకు చేరుకున్న వారిని టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు, అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. వీరు ముందుగా ధ్వజస్తంభానికి నమస్కరించి మూలమూర్తి దర్శనం చేసుకున్నారు. దర్శనానంతరం రంగనాయక మండపంలో వేదపండితులు మిగతా2లో...


## 26 మంది ప్రాణాల కంటే డబ్బు విలువైనదా?..

- భారత్, పాక్ మ్యాచ్‌పై అసదుద్దీన్ ఆగ్రహం




## అస్సాంలో 5.8 తీవ్రతతో భూకంపం..

ఉత్తర బెంగాల్, భూటాన్‌లో ప్రకంపనలు



## వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ అందుకున్న చంద్రబాబు మనవడు నారా దేవాన్ష్




**అమరావతి,సెప్టెంబర్ 14(పీసీడబ్ల్యూ న్యూస్):** ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు మనవడు నారా దేవాన్ష్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌ను అందుకున్నారు. లండన్‌లో వెస్ట్ మినిస్టర్ హాల్‌లో జరిగిన అవార్డుల వేడుకలో దేవాన్ష్‌కు అవార్డును ప్రదానం చేశారు. వేగవంతంగా చెక్‌మేట్ సాల్వర్-175 పజిల్స్ సాధించిన సందర్భంగా అవార్డు దక్కింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దేవాన్స్‌కు అభినందనలు తెలిపారు. గురువుల మార్గనిర్దేశంలో నెలలపాటు కష్టపడి ఈ ఘనత సాధించాడని పేర్కొన్నారు. 175 పజిల్స్‌లో ఫాస్టెస్ట్ చెక్‌మేట్ సాల్వర్ రికార్డు పట్ల గర్విస్తున్నానని అన్నారు. నారా దేవాన్ష్ తండ్రి , ఏపీ మంత్రి నారా లోకేష్ స్పందిస్తూ 10 ఏళ్ల వయసులోనే ఆలోచనలకు పదను పెడుతూ , ఒత్తిడిలో ప్రశాంతంగా ఉంటూ అంకిత భావంతో దేవాన్ష్ చెస్ నేర్చుకున్నాడని తెలిపారు. అతడి కష్టాన్ని, గంటల తరబడి కఠోర శ్రమను తండ్రిగా ప్రత్యక్షంగా చూశానని అన్నారు. నారా దేవాన్ష్ గతంలోనూ చెస్ డొమైన్‌లో రెండు రికార్డులు సాధించారు.

## గొప్ప రాజనీతిజ్ఞుడు బూర్గుల రామకృష్ణారావు



• సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, 14(పీసీడబ్ల్యూ న్యూస్):** స్టేట్ తొలి ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణా రావు 58వ వర్ధంతి సందర్భంగా ఆదివారం ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఘన నివాళులు అర్పించారు. జిహెచ్‌ఎంసి వద్ద గల బూర్గుల రామకృష్ణారావు విగ్రహం వద్ద పలువురు ప్రముఖులు నివాళ్లు అర్పించారు. ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ(పిసిసి) రాష్ట్రఅధ్యక్షుడు, శాసనమండలి సభ్యుడు బి.మహేష్‌కుమార్ గౌడ్, బిసి సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, బిసి కమిషన్ చైర్మన్ నిరంజన్, ఉర్దూ అకాడమి చైర్మన్ తాహెర్, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచంద్రరావు, హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, రిటైర్డ్ ఐఎఎస్ అధికారి బూసాని వెంకటేశ్వర్లు తదితరులు పలువురు ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ(పిసిసి) రాష్ట్రఅధ్యక్షుడు, శాసనమండలి సభ్యుడు బి.మహేష్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ వాణిని ఎలుగెత్తి చాటిన బూర్గుల రామకృష్ణారావు తెలంగాణ ఏర్పడడానికి నాంది పలికారని అన్నారు. తొలి ముఖ్య మంత్రిగా బూర్గుల రామకృష్ణారావు చెరగని మిగతా2లో...




## బీహార్‌లో అన్ని చోట్ల ఆర్జేడీ పోటీ

**కాంగ్రెస్ కూటమిపై ఒత్తిడి పెంచిన ఆర్జేడీ నేత తేజస్వి**

**సీట్ల పంపకంపై ప్రతిష్ఠంభన**




## బెట్టింగ్ యాప్ ప్రమోషన్‌లో నటీమణులకు నోటీసులు

## పాకిస్తాన్‌లో వరదల విధ్వంసం..

**101 మంది మృతి, నిరాశ్రయులైన 25 లక్షల మంది..**




## అలాయ్ బలాయ్.. సిఎం రేవంత్ రెడ్డికి దత్తన్న ఆహ్వానం




# 200 రోజులు గడిచినా మృతదేహాలు వెలికితీయరా..?: కెటిఆర్

**హైదరాబాద్,సెప్టెంబర్ 14(పీసీడబ్ల్యూ న్యూస్):** శ్రీశైలం ఎడమగట్టు కాలువ (ఎస్‌ఎల్‌బిసి) సొరంగం కూలిన ఘటన జరిగి 200 రోజులు దాటినా ఆరుగురు కార్మికుల మృతదేహాలను వెలికితీయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రేవంత్ సర్కారు నేరపూరిత నిర్లక్ష్యం వల్లే ఈ దుర్ఘటన జరిగిందని ఆరోపించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా కెటిఆర్ ప్రభుత్వ తీరును తప్పుబట్టారు. అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వం ఆరుగురు బాధితుల మృతదేహాలను కూడా వెలికితీయలేకపోయింది, కుటుంబాలకు ఎటువంటి పరిహారం కూడా చెల్లించలేదని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో చిన్నపాటి సమస్యలకే జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటీ బృందాన్ని పంపించి హంగామా సృష్టించిన కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, ఎస్‌ఎల్‌బిసి ఘటనపై దర్యాప్తు చేయడానికి ఎందుకు ఒక్క బృందాన్ని కూడా పంపలేదని ప్రశ్నించారు. ఒక్క ప్రశ్న కూడా ఎందుకు లేవనెత్తలేదని అడిగారు. బిజెపి బడే భాయ్ ఎందుకు తెలంగాణలో కాంగ్రెస్ చోటే భాయ్‌ని ఎప్పుడూ కాపాడుతున్నారు.. ఇది ఎలాంటి అపవిత్ర బంధం.. అని ఆయన నిలదీశారు. ఆరుగురు కార్మికులు ప్రాణాలు కోల్పోయి 200 రోజులు దాటినా ప్రభుత్వానికి పట్టడం లేదని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బిఆర్‌ఎస్ మళ్లీ అధికారంలోకి వచ్చిన రోజున, ఆ ఆరు కుటుంబాలకు న్యాయం జరిగేలా చూస్తామని కెటిఆర్ తెలిపారు. ఆ ఆరుగురి ప్రాణాలను బలిగొన్న వారికి శిక్ష పడేలా చేస్తామని చెప్పారు. కాంగ్రెస్ విధ్వంసం చేసిన ప్రతి దానితో పాటు ఎస్‌ఎల్‌బిసి



సొరంగం కూలిపోవడానికి గల కారణాలకు తాము సమాధానాలు రాబడతాం, ఇది బిఆర్‌ఎస్ వాగ్దానం అని కెటిఆర్ హామీ ఇచ్చారు.

## ప్రపంచంలో బిజెపియే అతిపెద్ద రాజకీయ పార్టీ: నడ్డా

(మొదటి పేజీ తరువాయి)

రద్దు చేశామని, అయోధ్యలో రామ మందిరం నిర్మించామని, సిఎఎ,వక్ఫ్ చట్టంలో సవరణలు తెచ్చామని, ట్రిపుల్ తలాఖ్‌ను రద్దు చేశామని అన్నారు. నేడు భారత్ ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉందన్నారు. జిఎస్టీ శ్లాబ్‌లను నాలుగు నుంచి రెండుకు కుదించామని అన్నారు. ఆయుధాలు, ఫార్మసీ, ఔషధాలు, మొబైల్ ఫోన్లను ఉత్పత్తి చేసి ఎగుమతిచేయడంలో భారత్ ముందుందని అన్నారు. అభివృద్ధి పథంలో ఎన్‌డిఎ ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఆయన తెలిపారు.

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా

(మొదటి పేజీ తరువాయి)

వేదాశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా టీటీడీ చైర్మన్, అదనపు ఈవో కలిసి తీర్థప్రసాదాలు, శ్రీవారి చిత్ర పటం అందించారు. ఈ కార్యక్రమంలో ఏపీ శాసన సభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు, రాజ్యసభ ఎంపీ సుధా నారాయణమూర్తి పాల్గొన్నారు.

## 26 మంది ప్రాణాల కంటే డబ్బు విలువైనదా?..

- **భారత్, పాక్ మ్యాచ్‌పై అసదుద్దీన్ ఆగ్రహం**

**హైదరాబాద్:సెప్టెంబర్ 14(పీసీడబ్ల్యూ న్యూస్):** ఏఐఎంఐఎం అధ్యక్షుడు, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై మండిపడ్డారు. పహల్గామ్ ఉగ్ర దాడిలో మరణించిన 26 మంది ప్రాణాల కంటే డబ్బు విలువైనదా? అని ప్రశ్నించారు. పాకిస్థాన్‌తో క్రికెట్ మ్యాచ్ ఆడటానికి భారత్ జట్టును అనుమతించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం ఒక కార్యక్రమంలో పాల్గొన్న అసదుద్దీన్ ఒవైసీ మాట్లాడారు. పహల్గామ్ ఉగ్ర దాడిలో జరిగిన ప్రాణ నష్టం కంటే ఆర్థిక లాభాలు ముఖ్యమా? అని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. 'అస్సాం ముఖ్యమంత్రి, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి, మిగతా వారందరికీ (బీజేపీ నేతలకు) నా ప్రశ్న ఏమంటే, పహల్గామ్‌లో 26 మంది పౌరులను మతం అడిగి కాల్చి చంపిన పాకిస్థాన్‌తో క్రికెట్ మ్యాచ్ ఆడకుండా తిరస్కరించే అధికారం మీకు లేదా?' అని నిలదీశారు.కాగా, పహల్గామ్ ఉగ్ర దాడిలో మరణించిన 26 మంది పౌరుల ప్రాణాల కంటే ఈ మ్యాచ్ ద్వారా సంపాదించిన డబ్బు విలువైనదా? అని అసదుద్దీన్ ఒవైసీ ప్రశ్నించారు. 'ప్రధానమంత్రిని మేం అడుగుతున్నాం. రక్తం, నీరు కలిసి ప్రవహించలేవని, ఉగ్రవాదం, చర్చలు కలిసి జరుగవని మీరు చెప్పారు. ఒక క్రికెట్ మ్యాచ్ నుంచి బీసీసీఐకి ఎంత డబ్బు వస్తుంది. రూ. 2000 కోట్లా, రూ. 3000 కోట్లా? మన 26 మంది పౌరుల ప్రాణాల కంటే ఈ డబ్బు విలువ ఎక్కువా?' అని నిలదీశారు. 26 మంది బాధిత కుటుంబాల వెంట తాము నిన్న ఉన్నామని, రేపు కూడా ఉంటామని అన్నారు.

## అస్సాంలో 5.8 తీవ్రతతో భూకంపం..

- **ఉత్తర బెంగాల్, భూటాన్‌లో ప్రకంపనలు**

**గౌహతి:సెప్టెంబర్ 14(పీసీడబ్ల్యూ న్యూస్):**అస్సాంలో భూకంపం సంభవించింది. ఆదివారం సాయం త్రం 4:41 గంటలకు 5.8 తీవ్రతతో భూమి కంపించింది. రాజధాని గౌహతిపైనా ప్రభావం చూపిం ది. దీంతో భవనాల్లో నిసించే జనం భయంతో బయటకు పరుగులుతీశారు. అస్సాంలోని ఉదల్గురి జిల్లాలో భూకంప కేంద్రాన్ని గుర్తించినట్లు అధికారులు తెలిపారు. ఐదు కిలోమీటర్ల లోతులో భూకంపం ఏర్పడినట్లు చెప్పారు. గౌహతితోపాటు ఉత్తర బెంగాల్, భూటాన్‌లో భూ ప్రకంపనలు సంభవించినట్లు వెల్లడించారు. ఇప్పటి వరకు ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం నమోదు కాలేదని తెలిపారు.కాగా, దేశంలో తరచుగా భూకంపాలు సంభవించే ప్రాంతాల్లో అస్సాం కూడా ఉన్నది. యురేషియన్ ప్లేట్ కింద భారత ప్లేట్ కలయిక వల్ల ఘర్షణ సంభవించే ప్రమాద జోన్ 5లో ఇది ఉన్నది.2న కూడా అస్సాంలోని సోనిత్‌పూర్‌లో 3.5 తీవ్రతతో భూకంపం సంభవించింది

## గొప్ప రాజనీతిజ్ఞుడు బూర్గుల రామకృష్ణారావు

(మొదటి పేజీ తరువాయి)

ముద్ర వేశారని, వారి దూరదృష్టి ఇప్పటికీ మనందరికి ఆదర్శమని అన్నారు. భవిష్యత్ తరాలకు బూర్గుల స్ఫూర్తిదాయక నేతగా నిలిచారని కొనియాడారు. వారు చూపిన మార్గంలోనే కాంగ్రెస్ పార్టీ నడుస్తూ ప్రజాసేవకు కట్టుబడి ఉందని తెలిపారు. యువతరానికి బూర్గుల రామకృష్ణారావు గారు మార్గదర్శి అని గౌరవంతో ఆయన గుర్తుచేశారు. **గాంధీభవన్‌లో** హైదరాబాద్ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి బూర్గుల బూర్గుల రామకృష్ణారావుకు ఆదివారం గాంధీ భవన్‌లో బూర్గుల చిత్ర పటానికి పిసిసి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ తోపాలు పలువురు కాంగ్రెస్ నేతలు పూల దండ వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా పిసిసి అధ్యక్షుడు బి.మహేష్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ గొప్ప సామాజిక సంస్కర్త, రాజనీతిజ్ఞుడు, బహు భాషావేత్త, హైదరాబాద్ రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణా రావు అని కొనియాడారు. బూర్గుల గొప్ప సామాజిక సంస్కర్త అని చెబుతూ చేపట్టిన కార్యక్రమాల గురించి వివరించారు. హైదరాబాద్ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి బూర్గులకు రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి నివాళులు అర్పించిన స్వాతంత్ర్య సమరయోధుడు, బహుభాషావేత్త, రాజనీతిజ్ఞుడు, భూదానోద్యమానికి చట్టబద్ధత కల్పించి భూ సంస్కరణలకు నాంది పలికిన మహానేత బూర్గుల రామకృష్ణారావు అని కొనియాడారు. **బిజెపి నేతల నివాళ్లు** తెలంగాణకు తొలి ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావు అని భావిస్తున్నానని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచంద్రరావు తెలిపారు. మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయతో కలిసి బూర్గుల రామకృష్ణారావు విగ్రహం వద్ద పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు.ం

## బెట్టింగ్ యాప్ ప్రమోషన్‌లో నటీమణులకు నోటీసులు

**న్యూఢిల్లీ,సెప్టెంబర్ 14(పీసీడబ్ల్యూ న్యూస్):** ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల ప్రమోషన్ కేసులో కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దూకుడు కొనసాగుతున్నది. ఇప్పటికే పలువురు నటీనటులను విచారించిన ఈడీ..తాజాగా బాలీవుడ్ నటి ఊర్వశి రౌతేలాతోపాటు, బెంగాల్ నటి, టీఎంసీ మాజీ ఎంపీ మిమి చక్రవర్తికి నోటీసులు జారీ చేసింది.మిమి చక్రవర్తిని ఈనెల 15న, ఊర్వశిని ఈ నెల 16న ఢిల్లీలో విచారణకు హాజరుకావాలని ఆదేశించింది. వీరిద్దరూ ప్రముఖ బెట్టింగ్ యాప్‌నకు ప్రచారం చేసినట్టు తెలిసింది. ఆర్థిక లావాదేవీలు, ప్రచారంలో వీరిద్దరి పాత్ర ఎంత మేరకు అన్నది తెలుసుకునేందుకు విచారణ అవసరమని ఈడీ భావిస్తున్నది.

## అలాయ్ బలాయ్.. సిఎం రేవంత్ రెడ్డికి దత్తన్న ఆహ్వానం



**న్యూఢిల్లీ,సెప్టెంబర్ 14(పీసీడబ్ల్యూ న్యూస్):** వచ్చే నెల మూడో తేదీన నిర్వహించతలపెట్టిన అలాయ్ బలాయ్ కార్యక్రమానికి ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డిని మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ ఆహ్వానించారు. ఆదివారం మర్యాదపూర్వకంగా సిఎం రేవంత్ రెడ్డి నివాసానికి వెళ్లి కలుసుకుని ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. యధావిధిగా నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో అలాయ్ బలాయ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు దత్తాత్రేయ ముఖ్యమంత్రికి వివరించారు.

## సైన్యాన్ని ఛీకొట్టి.. జాతి వ్యతిరేకులకు జై కొట్టే కంగాళి కాంగ్రెస్: మోడీ

(మొదటి పేజీ తరువాయి)

ఉగ్రవాదులకు మద్దతు ఇవ్వడం ద్వారా కాంగ్రెస్ ఎం సంకేతాలు ఇవ్వాలనుకొంటోందని ప్రశ్నించారు. పేరుకు అతి పురాతన పార్టీ , దేశం గురించి, ఇక్కడి మన సైనికుల గురించి ఆలోచించకుండా, ఎంతసేపూ పాక్‌కు వంత పాడుతోందని ప్రధాని మండిపడ్డారు. జాతి వ్యతిరేక శక్తులకు, చొరబాటుదార్లకు మద్దతు పలుకుతోందని విమర్శించారు. మన సరిహద్దుల్లోకి ఏ దిక్కు నుంచి అయినా చొరబాటుదార్లను బిజెపి అడ్డుకుంటుందని హెచ్చరించారు. వారు ఇక్కడికి వచ్చి, ఇక్కడి నేలను ఆక్రమించుకుని, నైసర్గిక స్వరూపాన్ని మార్చివేస్తామంటే చూస్తూ ఊరుకునేది లేదని తెలిపారు. ఆపరేషన్ సిందూర్ ఉగ్రవాదంపై పోరులో అత్యంత కీలక ఘట్టం.ఈ దశలో భారతీయత పట్ల అభిమానం ఉంటే ఎవరైనా మన సైన్యానికి మద్దతు పలకాల్సి ఉంటుంది. కానీ కాంగ్రెస్ పార్టీ నేతలు అసలు ఈ చర్యనే తప్పుపట్టారు. మన ఆత్మస్థయిర్యాన్ని దెబ్బతీసేందుకు యత్నించారని చెప్పారు. పాకిస్థాన్‌లోని కరడుగట్టిన ఉగ్రవాదులను తుదముట్టించడంలో మన సైన్యం సాగించిన సిందూర్ దశలో కాంగ్రెస్ వైఖరి దారుణంగా ఉందని విమర్శించారు. ఇక్కడ జరిగిన బహిరంగ సభలో ప్రధాని మోడీ పెద్ద ఎత్తున కాంగ్రెస్‌పై జాతి వ్యతిరేక ఆరోపణలకు దిగారు. ఆపరేషన్ సిందూర్ ఈ ప్రాంతంలోని మా కామాఖ్య చల్లని దీవెనలతో విజయవంతం అయిందని తెలిపారు. ఈ పవిత్ర స్థలికి తాను రావడం గర్వకారణంగా భావిస్తున్నానని చెప్పారు.**నెహ్రూ గాయాలతో అసామీలకు ఇప్పటికీ తీరని వెతనే** దేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ అసమర్థ వైఖరి దుష్ఫలితాలను అసామీలు ఇప్పటికీ భరించాల్సి వస్తోందన్నారు. 1962లో చైనా దురాక్రమణ దశలో నెహ్రూ అసామీలకు కల్గించిన గాయాలు ఇప్పటికీ రగులుతూనే ఉన్నాయని చెప్పారు. ఈ ప్రాంతంలో చొరబాటుదార్లను ఆక్రమిత స్థలాల నుంచి అసాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వా శర్మ తమ ధైర్యసాహసాలతో ఖాళీ చేయించారు, ఇందుకు ఆయన అభినందనీయులు అన్నారు. ఆక్రమణదారుల తొలిగింపు తరువాత ఇక్కడి రైతులు ఆయా భూముల్లో సాగు చేసుకుంటున్నారని తెలిపారు. ఆక్రమణదారుల ఆగడాలను, వారి దురాక్రమణలను, ఇక్కడి మహిళలు, బాలికలను అవమానించడాన్ని బిజెపి సహించబోదని చెప్పారు. దేశ భద్రత, సమగ్రత, జాతీయ భావనకు ముప్పు కల్గించే ఏ శక్తి ఆటలు సాగబోవని తెలిపారు.ఈ ప్రాంతపు భూమిపుత్రులు భారత్ రత్న భూపెన్ హజారికాను కాంగ్రెస్ గేలి చేయడం బాధాకరం అని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీ అసాంను దశాబ్దాల తరబడి పాలించింది. అయితే ఈ కాలంలో బ్రహ్మపుత్ర నదిపై కేవలం మూడు వంతెనలు నిర్మించారని చెప్పారు. అయితే బిజెపి పాలన దశలో, ఈ పదేండ్లలో ఆరు భారీ నిర్మాణాలు వెలిశాయని చెప్పారు. ఇక్కడి డబుల్ ఇంజిన్ ప్రభుత్వ పనితీరు ఫలితాలు అట్టడుగు జనం వరకూ చేరుతున్నాయని తెలిపారు. అసోం పర్యటన దశలో ప్రధాని మోడీ ఇక్కడ రూ 6300 కోట్ల విలువైన ఆరోగ్య, మౌలిక సాధనాసంపత్తుల పనులకు శంకుస్థాపన చేశారు. పలు రహదారుల పనులను కూడా ప్రారంభించారు.

## ఈ నెల 17 నుంచి పోషణ మాసం ప్రారంభం

**హైదరాబాద్,సెప్టెంబర్ 14(పీసీడబ్ల్యూ న్యూస్):**ఈ నెల 17 నుంచి అక్టోబర్ 16 వరకు రాష్ట్ర వ్యాప్తంగా పోషణ మాస మహోత్సవాన్ని నిర్వహించనున్నట్లు మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తెలిపారు. చిన్నారులు, మహిళల ఆరోగ్యం, పోషకాహారాన్ని మెరుగుపర్చే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ మహోత్సవాన్ని కేంద్ర ప్రభుత్వ సహకారంతో నిర్వహిస్తోంది. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకునేలా అంగన్వాడీ సిబ్బంది ద్వారా ప్రతి ఇంటికీ పోషణ సందేశం చేరవేసేలా ప్రభుత్వం కార్యచరణ సిద్ధం చేసింది. పోషణ మాసం మహోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు ప్రజాప్రతినిధుల ంతా చురుకుగా పాల్గొనాలని, తమ తమ నియోజక వర్గాల్లో ఈ కార్యక్రమాలకు ప్రోత్సాహం కల్పించాలని మంత్రి సీతక్క రాష్ట్రంలోని ప్రజాప్రతినిధులు అందరికి లేఖలు పంపారు.ఈ సందర్భంగా ఆదివారం మంత్రి సీతక్క ఒక ప్రకటన విడుదల చేశారు. కుటుంబ ఆరోగ్యానికి పోషకాహారం మొదటి అడుగు అయిన నేపథ్యంలో, ప్రతి ఇంటిలో పోషణపై చైతన్యం కల్పించడమే ఈ మాసం ప్రధాన ఉద్దేశ్యమని ఆమె పేర్కొన్నారు. ప్రజల్లో అవగాహన కల్పించేందుకు, ప్రత్యేక కార్యక్రమాలను చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున ప్రతి ఐసిడిఎస్ ప్రాజెక్టుకు రూ.30 వేలు, ప్రతి జిల్లాకు రూ.50 వేలు నిధులను విడుదల చేసినట్లు వెల్లడించారు. ఈ నిధులను ఉపయోగించి గ్రామస్థాయి నుండి జిల్లా, రాష్ట్ర స్థాయి వరకు పోషణపై చైతన్య కార్యక్రమాలు, అవగాహన శిబిరాలు, ఆరోగ్య పరీక్షల క్యాంపులు నిర్వహించాలని సంబంధిత అధికారులకు



మంత్రి సీతక్క ఆదేశాలు జారీ చేశారు.**జంక్‌ఫుడ్ వినియోగాన్ని తగ్గించేందుకు ప్రత్యేక కార్యాచరణ** ఈ పోషణ మాసం సందర్భంగా చిన్నారులకు నాణ్యమైన పూర్వ ప్రాథమిక విద్యతో పాటు, శరీరానికి అవసరమైన పోషకాహారాన్ని అందించేందుకు అనేక చర్యలు తీసుకుంటున్నామని మంత్రి సీతక్క ఆ ప్రకటనలో తెలిపారు. జంక్ ఫుడ్ వినియోగాన్ని తగ్గించేందుకు, అలాగే చక్కెర, ఉప్పు, నూనె వాడకంపై ప్రజల్లో అవగాహన పెంచేలా ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజల్లో సక్రమమైన ఆహారపు అలవాట్లను పెంపొందించేందుకు అంగన్వాడీ కార్యకర్తల సహకారంతో ప్రతి ఇంటికీ పోషణ సందేశం తీసుకెళుతామని పేర్కొన్నారు. పోషణ మిషన్‌లో పురుషుల భాగస్వామ్యాన్ని పెంపొందించడం ద్వారా కుటుంబాల్లో పోషకాహారంపై సమగ్ర అవగాహన కలిగించాలన్నదే ఈ కార్యక్రమ ఉద్దేశమని మంత్రి తెలిపారు. వోకల్ ఫర్ లోకల్ నినాదంతో గ్రామీణ స్థాయిలో ఉత్పత్తుల వినియోగాన్ని ప్రోత్సహించి ఆత్మనిర్భరతను పెంచే కార్యక్రమాలు కూడా ఇందులో భాగంగా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. టెక్నాలజీ వినియోగంతో గ్రామస్థాయిలోనూ పోషణ డేటాను సేకరించి, వాటిపై క్రమం తప్పకుండా పర్యవేక్షణ చేపడతామని వెల్లడించారు.**మెగా ఆరోగ్య శిబిరాలు నిర్వహించాలి** పోషణ మాస కాలంలో ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా మెగా హెల్త్ క్యాంపులు నిర్వహించాలని ఇప్పటికే చర్యలు చేపట్టినట్టు మంత్రి తెలిపారు. పోషణ తెలంగాణ నిర్మాణం మనందరి బాధ్యత, ప్రతి గ్రామం, ప్రతి కుటుంబంలో ఈ చైతన్యం పెంపొందాలి, ప్రజాప్రతినిధుల సహకారంతో ఈ మహోత్సవాన్ని విజయవంతం చేసి, ఆరోగ్య తెలంగాణకు బాటలు వేస్తామని అన్నారు. పోషణ మాసంలో భాగంగా ప్రతి రోజు చేపట్టాల్సిన కార్యక్రమాల వివరాలను సిద్ధం చేసి జిల్లాలకు పంపించామని, అందుకు అనుగుణంగా ఆయా కార్యక్రమాలను రాష్ట్ర వ్యాప్తంగా ఏకకాలంలో చేపట్టాలని మంత్రి సీతక్క సూచించారు. ఈ కార్యక్రమాల్లో ప్రజలంతా చురుకైన పాత్ర వహించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. పోషిత, ఆరోగ్యవంతమైన సమాజం నిర్మాణంలో ఈ పోషణ మాసం కీలక పాత్ర పోషిస్తుందని మంత్రి సీతక్క ఆశాభావం వ్యక్తం చేశారు.

## రాష్ట్రంలో మరో రెండు రోజులు వర్షాలు

**హైదరాబాద్,సెప్టెంబర్ 14(పీసీడబ్ల్యూ న్యూస్):**పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ఉత్తరాంధ్ర విదర్భ ప్రాంతంలో కేంద్రీకృతమైందని భారత వాతారణ కేంద్రం పేర్కొంది. దీనికి అనుబంధంగా ఉన్న ఉపరితల చక్రవాక ఆవర్తనం సగటు సముద్ర మట్టం నుంచి 4.5 కిలోమీటర్ల ఎత్తు వరకు కొనసాగుతందని తెలిపింది. ఈ అల్పపీడనం ఉత్తర దిశలో కదిలి ఉపరితల ఆవర్తనంగా బలహీనపడే అవకాశం ఉందని వెల్లడించింది. ఈ క్రమంలో ఏర్పడే అల్పపీడన ప్రభావంతో రాష్ట్రంలో మరో రెండు రోజుల వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం ప్రకటించింది. సోమవారం రాష్ట్రంలోని ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురుస్తాయని, ఉరుములు, మెరుపులు, గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని వాతావర కేంద్రం పేర్కొంది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది.**మూడు రోజుల ముందుగా నైరుతి తిరోగమనం** దేశంలో వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాముఖ్యంగా భావించే నైరుతి రుతుపవనాల తిరోగమనంపై భారత వాతవరణ శాఖ(ఐఎండీ) కీలక అప్డేట్ ఇచ్చింది. రుతుపవనాల తిరోగమనం సెప్టెంబర్ 15 నుంచి ప్రారంభమయ్యే అవకాశం ఉందని ఐఎండీ ముందుగా అంచనా వేయగా ఆదివారానికే పలు రాష్ట్రాల నుంచి నైరుతి వెనుదిరిగినట్లు వాతావరణ కేంద్రం వెల్లడించింది. సాధారణంగా జూన్ 1న నైరుతి రుతుపవనాలు దేశంలోకి ప్రవేశిస్తాయి. మొదట కేరళలోకి ప్రవేశించిన ఈ రుతుపవనాలు జులై 8 నాటికి దేశమంతటా విస్తరించి వర్షాలు అందిస్తాయి. తిరిగి సెప్టెంబర్ 17 నాటికి వాయువ్య దిశగా తిరోగమనిస్తూ అక్టోబర్ 15 నాటికి పూర్తిగా నిష్క్రమిస్తాయి. అయితే ఈ ఏడాది నైరుతి రుతుపవనాల నిర్ణీత సమయానికంటే ముందుగానే తిరోగమనానికి అనుకూల పరిస్థితులు ఉన్నాయని ఐఎండీ తెలిపింది. ఆదివారం వాయువ్య దిశగా రాజస్థాన్ నుంచి తిరుగుముఖం పట్టినట్లు ఐఎండీ పేర్కొంది. నైరుతి రుతుపవనాల తిరోగమన రేఖ ఆదివారం 30.5 ఉత్తర అక్షాంశం, 73.5 తూర్పు రేఖాంశాల మీదుగా శ్రీ గంగానగర్ నాగపూర్, జోద్పూర్, బార్మార్ మీదుగా కొనసాగుతోందని తెలిపింది. ఈ సంవత్సరం నైరుతి రుతుపవనాలు అంచనాల కంటే ముందుగా మే 24న కేరళలో ప్రవేశించాయి. 2009 తర్వాత రుతుపవనాలు అంచనాల కంటే ముందుగా రావడం ఇదే మొదటిసారి. 2009లో రుతుపవనాలు మే 23న ప్రవేశించాయి. జులై 8 సాధారణ తేదీకి తొమ్మిది రోజుల ముందే దేశ వ్యాప్తంగా విస్తరించాయి.

## బీహార్‌లో అన్ని చోట్ల ఆర్జేడీ పోటీ

- **కాంగ్రెస్ కూటమిపై ఒత్తిడి పెంచిన ఆర్జేడీ నేత తేజస్వి**
- **సీట్ల పంపకంపై ప్రతిష్ఠంభన**

**పాట్నా :సెప్టెంబర్ 14(పీసీడబ్ల్యూ న్యూస్):** రానున్న బీహార్ శాసన సభ ఎన్నికల్లో అన్ని నియోజక వర్గాల్లోనూ ఆర్జేడీ పోటీ చేస్తుందని ఆ పార్టీ సీనియర్ నేత తేజస్వి ప్రసాద్ యాదవ్ చెప్పారు. ముజఫర్‌పూర్ జిల్లాలోని కంటి పట్టణంలో ఆదివారం జరిగిన ఆర్జేడీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. మహా కూటమి భాగస్వామ్య పార్టీల మధ్య సీట్ల పంపకంలో ప్రతిష్టంభన ఏర్పడిన నేపథ్యంలో ఆయన ఈ ప్రకటన చేశారు. తేజస్వి మాట్లాడుతూ, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీపై విరుచుకుపడ్డారు.న తండ్రి, ఆర్జేడీ చీఫ్ లాలూ ప్రసాద్ యాదవ్ సాధించిన విజయాలను వివరించారు. ఆర్జేడీ పోటీ చేయబోతున్న కొన్ని నియోజకవర్గాల పేర్లను కూడా ఆయన చెప్పారు. వీటిలో ఒకదానిలో ప్రస్తుతం కాంగ్రెస్ ఎమ్మెల్యే ఉన్నారు. సీట్ల పంపకాల చర్చల్లో మిత్ర పక్షాలపై ఒత్తిడి పెంచడం కోసమే ఆయన ఈ విధంగా ప్రకటించారని విశ్లేషకులు చెప్తున్నారు. ఈ కూటమిలో ఆర్జేడీ, కాంగ్రెస్, వామపక్షాలు, వీఐపీ, జేఎంఎం, ఎల్‌జేపీ (పరాస్ వర్గం) ఉన్నాయి. కాంగ్రెస్ ఎక్కువ స్థానాలను ఆశిస్తున్నట్లు సమాచారం.

## పాకిస్తాన్‌లో వరదల విధ్వంసం..

**101 మంది మృతి, నిరాశ్రయులైన 25 లక్షల మంది..**

**పాకిస్తాన్,సెప్టెంబర్ 14(పీసీడబ్ల్యూ న్యూస్):** పాకిస్తాన్‌లో వరదలు విధ్వంసం సృష్టించాయి. దక్షిణ పంజాబ్‌లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలతో పెద్ద ఎత్తున వరదలు సంభవిచండంతో దాదాపు 2.5 మిలియన్ల మంది ప్రజలు నిరాశ్రయులు అయ్యారని.. దాదాపు 101 మంది ప్రాణాలు కోల్పోయారని స్థానిక అధికారులు తెలిపారు. ప్రస్తుతం వరదలు తగ్గుముఖం పట్టినప్ప టికీ.. విధ్వంసం స్థాయి ఇంకా స్థిరంగానే ఉందని చెప్పారు. ముల్తాన్, ముజఫర్‌గఢ్, రహీమ్ యార్ ఖాన్ జిల్లాల్లోని పలు గ్రామాలు వరదలు ముంచెత్తాయి. వరదల్లో చిక్కుకున్న కుటుంబాలను రక్షించడానికి 1,500 కంటే ఎక్కువ పడవలను ప్రావిన్షియల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ మోహరించారు. చీనాబ్, రావి, సట్లెజ్ నదుల వెంబడి ఉన్న గ్రామాల నుండి 12,427 మందిని తరలించారు. ప్రస్తుతం వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి."వరద నీరు పెరగడంతో మా బస్తీ నుండి దాదాపు 15,000 మంది ప్రజలు ఇళు వదిలి పెట్టి వెళ్లిపోవాల్సి వచ్చింది. ఇళ్ళు, పంటలు ధ్వంసమయ్యాయి. కొందరు ప్రజలు అద్దె పడవలో తప్పించుకున్నారు. కొంతమంది ఇప్పుడు సహాయ శిబిరాల్లో ఆశ్రయం పొందారు. మరికొందరు బహిరంగ ప్రదేశంలో నివసిస్తున్నారు.

# మేడారం మహా జాతరకు నూతన రహదారులు: మంత్రి సీతక్క







**ములుగు సెప్టెంబర్ 14(పీసీడబ్ల్యూ న్యూస్):** వచ్చే జనవరిలో జరగబోయే మహా మేడారం జాతరను విజయవంతం చేయడానికి జిల్లా యంత్రాంగం వేగంగా సన్నాహాలు చేస్తోంది. ఈ క్రమంలో భక్తుల రాకపోకలు సజావుగా సాగేందుకు, ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడడానికి అడవి మార్గంలో కొత్త రహదారులు నిర్మించనున్నట్లు రాష్ట్ర మంత్రి సీతక్క హామీ ఇచ్చారు.జిల్లా ఎస్పీతో పాటు మేడారం సర్కిల్‌లోని పోలీస్ అధికారులతో కలిసి రోడ్ల పరిస్థితిని పరిశీలించిన మంత్రి సీతక్క మాట్లాడుతూ –"ప్రస్తుతం ఉన్న రహదారులను వెడల్పు చేసి, కొత్త మార్గాలను అభివృద్ధి చేస్తాం. అటవీ ప్రాంతం గుండా ప్రత్యేకంగా కొత్త రహదారి మార్గాలను ఏర్పాటు చేస్తాం. కొండపర్తి – గోనెపల్లి –ముత్తాపురం మీదుగా పడికాపురం వరకు, కాల్వపల్లి పల్లి నుంచి కన్నేపల్లి వరకు, కాల్వపల్లి నుంచి ఊరటం వరకు బీటీ రోడ్డు నిర్మాణం చేపడుతున్నాం. అలాగే ఛత్తీస్‌గఢ్, ఖమ్మం వైపు నుంచి వచ్చే భక్తులకు చిన్నబోయినపల్లి – ఊరటం దాకా రహదారి మార్గం కల్పిస్తాం" అని వివరించారు.అలాగే రూ.16.5 కోట్లతో కొండాయి బ్రిడ్జిని మాహాజాతర ప్రారంభానికి ముందే పూర్తి చేస్తామని మంత్రి తెలిపారు. ఈ పనులకు అవసరమైన నిధులను ముఖ్యమంత్రి ఇప్పటికే మంజూరు చేసినట్లు పేర్కొన్నారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అటవీ ప్రాంతాల్లో పార్కింగ్ ప్రదేశాలు, మట్టి రోడ్లు, బీటీ రోడ్లు, డివైడర్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.సమ్మక్క సారలమ్మ గుడిని ఆదివాసి పూజారుల ఆచారాలు, సంప్రదాయాలకు భంగం కలగకుండా అభివృద్ధి చేస్తున్నాం. కొందరు దేవాలయ అభివృద్ధిపై చిల్లర రాజకీయాలు చేస్తూ దుష్ప్రచారం చేస్తున్నారు. భక్తులు అలాంటి మాటలను నమ్మవద్దు. నేను ఆదివాసి బిడ్డగా వారి సంప్రదాయాలు, విశ్వాసాలు కాపాడటమే నా కర్తవ్యం" అని మంత్రి సీతక్క స్పష్టం చేశారు

---

# గుమాస్తా కార్మికులకు ఎస్ ఫామ్స్ ఇవ్వాలి

**హన్మకొండ సెప్టెంబర్ 14(పిసిడబ్ల్యు న్యూస్):** ఆల్ షాప్ గుమస్తాల ఆధ్వర్యంలో వరంగల్ బట్టల బజార్లో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో గుమాస్తాల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏఐసిటి యు జిల్లా ప్రధాన కార్యదర్శి ముక్కెర రామ స్వామి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు నర్ర ప్రతాప్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ వరంగల్లో వివిధ షాపులలో పని చేస్తున్న గుమస్తా కార్మికులు సంవత్సరాలుగా వరంగల్ బట్టల పనిచేస్తున్న గుమాస్తా సోదరీ, సోదరీ మణులకు యాజమాని వద్ద పని చేస్తున్నారు గుమాస్తాలకు పని చేస్తున్నట్లుగా ఎలాంటి గుర్తింపు లేదు యాజమాన్ల నుండి బోనస్ సర్వీస్ ఇతర బెనిఫిట్స్ మరియు ఈఎస్ఐపిఎఫ్ బోనస్ సర్వీసు ఎస్ ఫామ్స్ సౌకర్యములు కల్పించడం లేదు రోజుకు 10 నుండి 12 గంటలు పనిచేయించు కుంటూ అతి తక్కువ వేతనాలు ఇస్తూ కార్మికుల చేత వెట్టి చాకిరి చేయించుకుంటున్నారు అన్నారు నిత్యవసర సరుకుల




సరుకుల ధరలు పెరగడం మూలంగా ఇచ్చే జీతం సరిపోక కుటుంబాల ను పోషించుకోలేక దుర్భరమైన జీవితాలు గడిస్తున్నారు జీతము పెంచమని అడిగితే ఉన్న జీతాన్ని తగ్గించి టార్గెట్లు పెడుతూ ఇబ్బందులు పెడుతున్నారు మహిళా కార్మిక సోదరులకు అతి తక్కువ వేతనాలు 5000/– నుండి 8000 రూపాయల వరకు ఇస్తూ కార్మికుల శ్రమను దోచుకుంటున్నారు జీతం పెంచమని అడిగితే పెంచకుండా ఇస్తున్న జీతాన్ని తగ్గిస్తూ నీ ఇష్టం ఉంటే ఉండు లేకుంటే వెళ్లిపొమ్మని యజమానులు ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్నారని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికే కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తూ పెట్టుబడుదారులకు యాజమాన్లకు అనుకూలంగా చట్టాలు కార్మికులను నూతన బానిసత్వంలోకి నెట్టే ప్రయత్నం ముమ్మర ప్రయత్నాలు కొనసాగిస్తుందన్నారు కార్మికుల హక్కులను కాపాడడం కోసం పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం నెలకు 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బావు రామస్వామి, రాజేందర్ బచ్చు లక్ష్మణ్, బండి మనోహర్, కుమారస్వామి, బిల్లా మోహన్, నాగరాజు, శ్రీనివాస్, ఎన్ రాజు ,డి రవీందర్, రమేష్, వేముల కిరణ్ కుమార్, డి. సురేష్, శ్రావణ్, శ్రీనాథ్, మధు, హరికృష్ణ మరియు తదితరులు పాల్గొన్నారు.

---

# గ్రామ గ్రామాన బీసీల భావజాలం...

**● రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవులు, -సబ్బని వెంకట్**










**కరీంనగర్,సెప్టెంబర్14(పీసీడబ్ల్యూ న్యూస్):** బీసీల భావజాలాన్ని ప్రతి గ్రామానికి, ప్రతి ఇంటికి తీసుకెళ్తామని రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవులు మరియు సబ్బని వెంకట్ అన్నారు. కరీంనగర్‌లోని పద్మశాలి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ రాజ్యాధికార సభలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.గత 75 ఏళ్లుగా బీసీలు ఎన్నో నష్టాలను చవిచూస్తున్నారని, ఇకనైనా మేల్కొని తమ హక్కుల సాధన కోసం పోరాడాలని చిరంజీవులు పిలుపునిచ్చారు. బీసీలు తమ ఆత్మన్యూనతా భావాన్ని విడిచిపెట్టి చైతన్యంతో పోరాడాల్సిన అవసరం ఉందని ఆయన నొక్కి చెప్పారు. బీసీలలో చైతన్యం నింపడం కోసం ఇప్పటికే పలు పుస్తకాలు, వ్యాసాలు రాశామని తెలిపారు.గతంలో హైదరాబాద్‌లో జరిగిన బీసీల సమావేశంలో కులగణన డిమాండ్ చేయగా ప్రభుత్వం దిగివచ్చిందని, అదే స్ఫూర్తితో 42% రిజర్వేషన్లు సాధించుకోవడానికి పోరాడాలని ఆయన సూచించారు. బీసీ రిజర్వేషన్ బిల్లును కేంద్రం 9వ షెడ్యూల్లో పొందుపరచాలని డిమాండ్ చేశారు.సబ్బని వెంకట్ మాట్లాడుతూ, ఒక వ్యక్తికి ముఖ్యమంత్రి లేదా పార్టీ అధ్యక్ష పదవి వస్తే బీసీలందరికీ న్యాయం జరగదని, మారుమూల గ్రామంలోని బీసీ నాయకుడికి కూడా పదవులు లభిస్తేనే నిజమైన న్యాయం జరుగుతుందని అన్నారు. అలాగే, 42% రిజర్వేషన్ అంశాన్ని రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్లో చేరిస్తేనే పార్టీలను, ప్రభుత్వాన్ని నమ్మగలమని ఆయన స్పష్టం చేశారు. కేటీఆర్ తన వర్కింగ్ ప్రెసిడెంట్ పదవిని ఒక బీసీకి ఇచ్చి బీసీ సభలు పెడితే బాగుంటుందని చురకలు అంటించారు.ఈ కార్యక్రమంలో బీసీ ఇంటలెక్చువల్ ఫోరం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఉరుమల్ల విశ్వం, ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ, కరీంనగర్ జిల్లా బీసీఐఎఫ్ నాయకులు ఇప్పనపెల్లి సాంబాన్, మాజీ జెడ్పీటీసీ చొప్పదండితో పాటు వెయ్యి మంది బీసీ మేధావులు పాల్గొన్నారు.

---



# యూరియా కొరతకు కాంగ్రెస్ ప్రభుత్వమే కారణం

**● బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టిముక్కుల సురేష్**

**పెద్దపల్లి సెప్టెంబర్ 14 (పిసిడబ్ల్యూన్యూస్):-** తెలంగాణలో యూరియా కొరత, రైతులు పడుతున్న గోసకు కాంగ్రెస్ ప్రభుత్వమే కారణమని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి ఆరోపించారు. ఆదివారం పెద్దపల్లిలో ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కోరినట్లు 6.12లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను కేంద్ర ప్రభుత్వం పంపించినట్లు తెలిపారు. ఇప్పటికే రాష్ట్రంవద్ద 1.76లక్షల యూరియా నిల్వలు ఉన్నాయని, అయినా యూరియా కొరత ఎందుకు ఏర్పడిందని ప్రశ్నించారు. రైతులకు యూరియా సరిగా సరఫరా చేయలేని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు ఎలా అమలు చేస్తారని నిలదీశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో సైతం యూరియా అడిగిన రైతులకు బేడీలు వేసి జైళ్ళకు పంపించిన ఘనతను మూటగట్టుకుందని గుర్తు చేశారు. రైతుల కన్నీళ్ళతో కాలం వెళ్ళదీస్తున్న ఇరుపార్టీలకు ప్రజలు తగిన గుణపాటం చెప్తారని హెచ్చరించారు. ఇప్పటికైన ప్రభుత్వం మేల్కొని రైతులకు సరిపడా యూరియాను సరఫరా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బిజెపి సుల్తానాబాద్ మండల అధ్యక్షుడు కందుల శ్రీనివాస్, జిఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు కనుకుంట్ల జోగేందర్, బొడ్డుపల్లి కుమార్ పాల్గొన్నారు.

---

# భూపాలపల్లి జిల్లాలో జాతీయ మెగా లోక్-అదాలత్‌లో 1466 కేసుల రాజీ

**● జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**



**భూపాలపల్లి సెప్టెంబర్ 14 (పిసిడబ్ల్యూ న్యూస్):** జాతీయ మెగా లోక్–అదాలత్ లో భాగంగా భూపాలపల్లి జిల్లాలో మొత్తం 1466 కేసులు రాజీ కుదిరాయి. ఈ కేసుల్లో ఇరు వర్గాలను చర్చల ద్వారా రాజీకి తెచ్చి సత్వర పరిష్కారం చేశారు.**కేసుల వివరాలు:** ఐపీసీ & BNS కేసులు – 355 సైబర్ క్రైమ్ – 15 & MV యాక్ట్ – 1096 మొత్తం = 1466 కేసులుఈ సందర్భంగా ముఖ్యంగా 15 సైబర్ క్రైమ్ కేసుల్లో రూ. 88,000/– మొత్తాన్ని తిరిగి బాధితుల ఖాతాల్లో జమ చేయడానికి సంబంధిత బ్యాంక్ నోడల్ అధికారులకు ఆదేశాలు జారీ చేయబడ్డాయి. ఇది బాధితులకు ఉపశమనంగా నిలిచింది.జిల్లా ఎస్పీ శ్రీ కిరణ్ ఖరే ఐపీఎస్ గారు మాట్లాడుతూ, "లోక్–అదాలత్ అనేది క్షణికావేశంలో చేసిన తప్పులను సరిదిద్దుకునే అద్భుతమైన వేదిక. చిన్న గొడవలు కోర్టుల్లో సంవత్సరాల తరబడి నిలవకుండా, రాజీ మార్గం ద్వారా సమస్యలు పరిష్కరించుకోవడం సమాజానికి ఎంతో మేలు చేస్తుంది. రాజీ మార్గమే రాజమార్గం అనే భావన ప్రతి ఒక్కరిలో ఉండాలి" అని అన్నారు.అదే విధంగా, ఈ లోక్–అదాలత్ విజయవంతం కావడంలో కృషి చేసిన పోలీస్ అధికారులు, కోర్టు సిబ్బంది, సైబర్ క్రైమ్ యూనిట్ ను ఎస్పీ గారు అభినందించారు.లోక్–అదాలత్ వంటి వేదికలు సమాజంలో శాంతి నెలకొల్పడంలో కీలక పాత్ర పోషిస్తాయని, ప్రజలు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ గారు పిలుపునిచ్చారు.

# తెలంగాణ జర్నలిస్టు యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులుగా బుక్క శంకర్ రావు

**● సీరోల్ మండల అధ్యక్షులుగా పెద్దోజు శ్రీనివాస్ చారీ**



**మహబూబాబాద్ జిల్లా సెప్టెంబర్ 14(పి.సి.డబ్ల్యూ న్యూస్):** తెలంగాణ జర్నలిస్టు యూనియన్ (టీజేయు) మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షులుగా బుక్కా శంకర్ రావు, సిరోలు మండల అధ్యక్షుడిగా పెద్దోజి శ్రీనివాస చారిని నూతనంగా నియమించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు పోతుల దిలీప్ యాదవ్ వారిని శాలువా కప్పి నియామక పత్రాలు అందజేశారు.అవసరమైతే జర్నలిస్టుల పక్షాన ఎల్లప్పుడూ నిలబడతానని, "ప్రభుత్వానికి – ప్రజలకు జర్నలిస్టులు వారధిలా ఉండాలి. నిజాన్ని నిర్భయంగా రాయాలి. జర్నలిస్టులకు ఎలాంటి సమస్యలు వచ్చినా టీజేయు తరపున సహకారం అందిస్తాను" అని ఆయన అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో పలు కార్యక్రమాలు నిర్వహిస్తూ జర్నలిస్టుల పక్షాన పోరాడుతున్నది తెలంగాణ జర్నలిస్టు యూనియన్ అని దిలీప్ యాదవ్ స్పష్టం చేశారు.

# బుల్లెట్ బండిపై ఎస్పీతో మంత్రి సీతక్క



**ములుగు సెప్టెంబర్ 14 (పిసిడబ్ల్యూ న్యూస్):** ములుగు: ప్రజల్లో కలిసిపోతూ సాధారణ వ్యక్తిలా వ్యవహరించే స్వభావం మరోసారి బయటపడింది. ములుగు జిల్లా ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క ఆదివారం మేడారం సమ్మక్క – సారలమ్మ మహా జాతర ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శబరీష్ నడిపిన బుల్లెట్ బైక్‌పై వెనుక కూర్చుని జాతర పరిసరాలను పరిశీలించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మంత్రి – ఎస్పీ బుల్లెట్‌పై తిరుగుతున్న దృశ్యం స్థానికులు, భక్తుల్లో ఆసక్తిని రేకెత్తించింది.జాతర ప్రాంతంలోని రహదారులు, పార్కింగ్ స్థలాలు, ట్రాఫిక్ నియంత్రణ చర్యలను ఆమె పరిశీలించారు. అనంతరం అధికారులతో సమీక్ష నిర్వహించి భక్తుల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు.భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందుగానే సకల సదుపాయాలు కల్పించాలి. జాతర సమయానికి అన్ని పనులు పూర్తి చేయాలి" అని మంత్రి స్పష్టంగా తెలిపారు.సాధారణ వ్యక్తిలా ప్రవర్తించే సీతక్క శైలి మరోసారి అందరినీ ఆకట్టుకుంది.

# హైదరాబాద్‌లోని ఎంఐఎం కేంద్ర కార్యాలయంలో పార్టీ అధ్యక్షుడు బారిస్టర్ అసదుద్దీన్ ఒవైసీని కలిసిన పెద్దపల్లి టౌన్ అధ్యక్షుడు ఇమ్రాన్ అలీ

**పెద్దపల్లి, సెప్టెంబర్ 14, 2025 (పిసిడబ్ల్యూన్యూస్) :** పెద్దపల్లి ఎంఐఎం టౌన్ ప్రెసిడెంట్ మొహమ్మద్ ఇమ్రాన్ అలీ నేతృత్వంలో పార్టీ నాయకులు ఆదివారం రోజున హైదరాబాద్‌లోని ఎంఐఎం కేంద్ర కార్యాలయంలో పార్టీ అధ్యక్షుడు బారిస్టర్ అసదుద్దీన్ ఒవైసీని కలుసుకున్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు, పార్టీ వ్యూహంపై జరిగిన ఈ సమావేశంలో ఒవైసీ, మొహమ్మద్ ఇమ్రాన్ అలీ గారి కృషి, ప్రజా సేవాపట్ల నిబద్ధతను అభినందిస్తూ, పెద్దపల్లిలో యువతను చైతన్యపరచడంలో, ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న ఆయన పనితీరుపై విశ్వాసం వ్యక్తం చేశారు. ఇమ్రాన్ అలీలాంటి నిబద్ధత కలిగిన నాయకులే పార్టీ బలం అని పేర్కొంటూ, భవిష్యత్తులో ప్రజల హక్కుల సాధనకు, సమాజ అభ్యున్నతికి తాను సంపూర్ణ మద్దతు ఇస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఇమ్రాన్ తో పాటు సయ్యద్ ఇమ్రాన్ మరియు జుబేర్ పాల్గొన్నారు.



## భూపాలపల్లి జిల్లా మాదిగ శక్తి అధ్యక్షుడిగా పులిగంటి మల్లేష్



**పెద్దపల్లి,సెప్టెంబర్ 14(పిసిడబ్ల్యూన్యూస్):** భూపాలపల్లి జిల్లా మల్హార్ రావు మండలం చిన్న తూండ్ల గ్రామానికి చెందిన పులిగంటి మల్లేష్ ను మాదిగ శక్తి భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడిగా నియమించినట్లు మాదిగ శక్తి వ్యవస్థాపక అధ్యక్షుడు బొంకూరి సురేందర్ సన్నీ ప్రకటించారు.ఈ మేరకు ఆదివారం నియామక పత్రాన్ని మల్లేష్ కు అందజేశారు. ఈ సందర్భంగా సురేందర్ సన్నీ మాట్లాడుతూ మాదిగలు ఆర్థిక,రాజకీయ, సామాజిక,విద్య,ఉద్యోగ,వ్యాపార రంగాల్లో అభివృద్ధి చెందడానికి మాదిగ శక్తి సంస్థ కృషి చేస్తుందని తెలిపారు.డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్,మన్యవార్ కాన్షీరాంల ఆశయాల సాధనకు మాదిగ శక్తి నిరంతరం కృషి చేయాలని మల్లేష్ కు సూచించారు.తనపై నమ్మకంతో నియామకం చేసిన సురేందర్ సన్నీ కి,తన నియామకానికి సహకరించిన పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కల్లపల్లి రవికి మల్లేష్ కృతజ్ఞతలు తెలియజేశాడు.

## ఉద్యోగ విరమణ అభినందన సన్మాన సభ



**హన్మకొండ సెప్టెంబర్ 14(పిసిడబ్ల్యు న్యూస్):** పి ఆర్ టి యు హసన్ పర్తి మండల మాజీ అధ్యక్షులు చాడ సుదర్శన్ రెడ్డి ఉద్యోగ విరమణ అభినందన సన్మాన సభలో ప్రసంగి స్తున్న పి ఆర్ టి యు ప్రముఖులు గౌరవ శాసన మండలి సభ్యులు శ్రీపాల్ రెడ్డి. మరియు ఈ కార్య క్రమంలో పాల్గొన్న జనగామ జిల్లా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి భిక్షం గౌడ్, హనుమకొండ జిల్లా పి ఆర్ టి యు అధ్యక్షులు మందల తిరుపతిరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఫలిత శ్రీహరి, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శులు రవీందర్ రెడ్డి, ఎన్.మహేందర్, ములుగు జిల్లా అధ్యక్షులు యాకుబు రెడ్డి, జనగామ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మహిపాల్ రెడ్డి, ఎల్లారెడ్డి, హసన్ పర్తి మండల విద్యాశాఖధికారి శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మధుకర్ రెడ్డి, విష్ణుమూర్తి, వివిధ మండలాల పిఆర్టియు అధ్యక్ష ప్రధాన కార్య దర్శులు, ఉపాధ్యాయ మిత్రులు, బంధుమిత్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## శభాష్ పోలీస్....





**చిట్యాల, సెప్టెంబర్ 14 (పిసిడబ్ల్యూ న్యూస్):** భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని గర్మిళ్లపల్లి గ్రామంలో మానేరు వాగులో ఇసుక నింపడానికి వెళ్లిన ఏడుగురు కూలీలు మరియు 9 ట్రాక్టర్లు అకస్మాత్తుగా పై నుండి వచ్చిన వరద వల్ల మధ్యలో చిక్కుకున్నారు.అట్టి సమాచారం అందుకున్న పోలీస్ శాఖ వెంటనే స్పందించి గ్రామస్తుల సహాయంతో వరదలో చిక్కుకున్న ఏడుగురు వ్యక్తులను తాడు సహాయంతో బయటికి తీసుకురావడం జరిగింది.వరద ఉదృతి పెరుగుతున్న కూడా ప్రాణాలను లెక్కచేయకుండా రోప్ సహాయంతో ఏడుగురు కూలీలు చిక్కుకున్న స్థలంలోకి వెళ్లి వారిని కాపాడిన మహేందర్ , సతీష్ భూపాలపల్లి జిల్లా అశోక్ కుమార్,.రవి మరియు చిట్యాల మల్లేశ్ లు శాలువతో సత్కరించి అభినందించారు.ఇట్టి రెస్క్యూ ఆపరేషన్ జిల్లా కిరణ్ ఖరే ఆదేశాలతో వేగంగా చేపట్టిన సంపత్ రావు,చిట్యాల మల్లేశ్, లు సుధాకర్,శ్రవణ్ లను , సందీప్‌లను గర్మిళ్ళపల్లి గ్రామస్తులు మరియు వరదలో నుండి బయటికి వచ్చిన వారు కృతజ్ఞతలు తెలిపారు.

# కరీంనగర్ కార్పొరేషన్ పై ఎంఐఎం జెండా ఎగురవేస్తాం

**• స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏ రాజకీయ పార్టీతో పొత్తు వద్దు • కరీంనగర్లో 25 స్థానాల్లో పోటీ చేసేందుకు అనుమతి ఇవ్వండి • అధినేత అసదుద్దీన్ ఒవైసీకి గులాం అహ్మద్ హుస్సేన్ విజ్ఞప్తి • గులాం అహ్మద్‌ను సన్మానించిన ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ**








**కరీంనగర్ టౌన్ సెప్టెంబర్ 14(పిసిడబ్ల్యు న్యూస్):** కార్యకర్తలు అందర్నీ సమిష్టిగా కలుపుకు పోతూ, వర్గ విభేదాలను పక్కన పెట్టి, కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పై ఎంఐఎం పార్టీ జెండాను ఎగురవేస్తామని, సర్పంచ్ ,జెడ్పిటిసి, ఎంపీటీసీ ఎన్నికల్లో సైతం పోటీ చేసి సత్తా చాటుతామని ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ ఎంఐఎం అధినేత భారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీకి భరోసా ఇచ్చారు. ఆదివారం ఉదయం హైదరాబాద్ ఎంఐఎం పార్టీ జాతీయ ప్రధాన కార్యాలయంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల కమిటీ నాయకులతో ఎంఐఎం అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ, ముఖాముఖిగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా తరపున గులాం అహ్మద్ హుస్సేన్ మాత్రమే సమావేశంలో మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏ రాజకీయ పార్టీతో పొత్తు వద్దని గతంలో బిఆర్ఎస్ పార్టీతో స్నేహపూర్వక పోటీ వల్ల కరీంనగర్లో ఎంఐఎం పార్టీ తీవ్రంగా నష్టపోయిందన్నారు. 7సీట్లకు డబుల్ గెలిచే అవకాశాలు ఉన్నప్పటికీ, బీఆర్ఎస్ ఎమ్మెల్యే వల్ల నీరుగారిపోయిందన్నారు. కరీంనగర్ నగరంలో 66 డివిజన్లకు గాను 38 డివిజన్లలో కమిటీలు వేశామని, 25డివిజన్లలో ఎంఐఎం పార్టీ బలంగా ఉందని, ఈ25 డివిజన్లలో ఎంఐఎం పార్టీ అభ్యర్థులు గెలిచే అవకాశం ఉన్నందున పోటీ చేసేందుకు అనుమతి కల్పించాలని విజ్ఞప్తి చేశారు. సర్పంచ్, జెడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల్లో సైతం ఎంఐఎం పార్టీ పోటీ చేసి సత్తా చాటుతుందన్నారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లాలోని జగిత్యాల, కోరుట్ల, మెట్ పల్లి, రామగుండం, పెద్దపల్లిలో సైతం ఎంఐఎం పార్టీ పోటీ చేసి పెద్ద ఎత్తున విజయం సాధించే దిశగా కృషి చేస్తున్నామన్నారు. ఎంఐ పార్టీలో చేరే వారి కోసం అందరికీ తలుపులు తెరిచే ఉంచామన్నారు. ఒకరిద్దరూ అసంతృప్తిగా ఉండడం ఏరాజకీయ పార్టీలోనైనా సహజమని, వారి కోసం పార్టీని బలోపేతం చేయకుండా ఉంటామా అని ప్రశ్నించారు. వక్ఫ్ భూముల పరిరక్షణ కోసం, ఈద్గా భూమి, ఖబ్రస్థాన్ల భూముల సాధన కోసం ఎంఐఎం ఖచ్చితంగా పోరాటం చేస్తుందన్నారు. ఈసందర్భంగా ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ చివరగా అధ్యక్ష ఉపన్యాసం చేశారు. పార్టీ అధ్యక్షుడి నిర్ణయమే సుప్రీం అని, పార్టీ బలోపేతం కోసం అధ్యక్షుడు తీసుకున్న నిర్ణయాలకు యావాన్మంది ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, నాయకులు కట్టుబడి వుండాలని ఎంఐఎం అధినేత జిల్లా ఎంఐఎం శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలకు సమయం ఆసన్నమైందని, పార్టీ శ్రేణులు పూర్తిస్థాయిలో సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈసందర్భంగా గులాం అహ్మద్ హుస్సేన్ కు ఎంఐఎం అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీ, గజ మాలతో ఆత్మీయంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో..మాజీ కార్పొరేటర్లు, ఉమ్మడి జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సామాజిక, రాజకీయ రంగాలలో రజకులకు తగిన ప్రాధాన్యత లభించాలి: సంగెం సత్యనారాయణ...



**హుజూరాబాద్,సెప్టెంబర్14(పీసీడబ్ల్యూ న్యూస్):** హుజూరాబాద్ మండలం పెద్దపాపయ్యపల్లి గ్రామంలో రాష్ట్ర రజక సంఘం ప్రధాన కార్యదర్శి కొలిపాక సారయ్య ఆధ్వర్యంలో గ్రామ రజక సంఘం నూతన పాలకవర్గ కమిటీ ఎన్నిక జరిగింది. ఈ కార్యక్రమం అనంతరం ప్రమాణ స్వీకార మహోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ కమిటీలో ముప్పు కుమార్ స్వామి అధ్యక్షుడిగా, కొలిపాక లింగయ్య ప్రధాన కార్యదర్శిగా, కొలిపాక ఎల్లయ్య ఉపాధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. అలాగే ఆవు నూరి అరవింద్, కొలిపాక రాజయ్య, కొలిపాక సాయిరాం, కొలిపాక అనిల్ ప్రచార కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించారు. గౌరవ అధ్యక్షుడిగా ముప్పు రాజయ్య, సలహాదారుగా కొలిపాక మొగిలిని నియమించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర పద్మశాలి సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ సంగెం సత్యనారాయణ విచ్చేశారు. నూతనంగా అధ్యక్షుడిగా ఎన్నికైన ముప్పు కుమారస్వామిని శాలువాతో సత్కరించి అభినందించారు.ఈ సందర్భంగా సంగెం సత్యనారాయణ మాట్లాడుతూ, రజకులు అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చెందాలని, స్థానిక సంస్థల్లో వారికి సరైన గుర్తింపు, స్థానం దక్కాలని ఆకాంక్షించారు. చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని కొనసాగించాలని కోరారు. ప్రభుత్వపరంగా వారికి అందాల్సిన సంక్షేమ ఫలాలు సక్రమంగా అందాలని ఆయన పేర్కొన్నారు. నూతనంగా ఎన్నికైన పాలకవర్గ కమిటీకి శుభాకాంక్షలు తెలియజేశారు.




## జాతీయ మెగా లోక్-అదాలత్‌లో 1698 కేసులలో రాజీ

**• సైబర్ క్రైమ్స్ 266 కేసులలో 1.05 కోట్ల రూపాయలను తిరిగి సైబర్ బాధితులకు అందేలా ఉత్తర్వులు • జాతీయ మెగా లోక్-అదాలత్ ను విజయవంతం చేసిన అధికారులు, సిబ్బంది**

**• అభినందించిన జిల్లా ఎస్పీ శ్రీ. పరితోష్ పంకజ్**

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 14 (పిసిడబ్ల్యు న్యూస్):** సంగారెడ్డి జిల్లా ఎస్పీ ఒక ప్రకటనలో మాట్లాడుతూ గత నెల రోజుల నుండి శనివారం వరకు శనివారం వరకు జరిగిన జాతీయ మెగా లోక్-అదాలత్ లో భాగంగా, జిల్లా అధికారులు సిబ్బంది పూర్తి నిబద్ధతలో విధులు నిర్వహించి, జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీసు స్టేషన్లలో నమోదైన, రాజీ పడటానికి అవకాశం ఉన్నటువంటి, చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న 540 ఐ.పి.సి., 318 ఇ-పెట్టి, 840 - డిడి కేసులు మొత్తం 1698 కేసులలో కక్షిదారులను రాజీ కుదిర్చడం జరిగింది అన్నారు. సైబర్ క్రైమ్ - 266 కేసులలో 1.5 కోట్ల రూపాయాలను తిరిగి సైబర్ క్రైమ్ బాధితులకు అందించే విధంగా ఉత్తర్వులను ఇప్పించడం జరిగింది అన్నారు. క్షణికావేశంలో చేసే తప్పులను సరిదిద్దు కోవాడానికి లోక్-అదాలత్ అనేది ఒక సువర్ణావకాశం అని,అనవసర గొడవలకు పోయి జీవితాలను ఇబ్బందులపాలు చేసుకోకూడదని అన్నారు. రాజీ మార్గమే రాజా మార్గం అని, రాజీ కుదుర్చుకోవడానికి అవకాశం ఉన్న అన్ని కేసులల్లో ఇరు వర్గాలు రాజీపడవచ్చు అన్నారు.ముఖ్యంగా సైబర్ నేరాలలో బాధితులకు సత్వర న్యాయం చేయడానికి, టి జి సి ఎస్ బి తెలంగాణ రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శ్రీమతి. శిఖాగోయల్ ఐపిఎస్. ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన D4C సత్ఫలితాలను ఇస్తుందని ఎస్పీ అన్నారు.ప్రజలెవరైనా సైబర్ మోసాలకు గురి అయినట్లయితే వెంటనే 1930 కి కాల్ చేసి గాని, ఎన్.సి.ఆర్.పి పోర్టల్ ద్వారా గాని దరఖాస్తు చేయాలని సూచించడం జరిగింది.ఈ సందర్భంగా జాతీయ మెగా లోక్-అదాలత్ ను విజయవంతం చేసిన అధికారులు సబ్-డివిజినల్ అధికారులకు, D4C - డిఎస్పీ వేణుగోపాల్ రెడ్డి, ఇన్స్పెక్టర్ రవి, డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ రమేష్, కోర్టు లైజనింగ్ అధికారి సత్యనారాయణ ఎస్ఐ, కోర్ట్ డ్యూటీ, సైబర్ సెల్ సిబ్బందిని ఎస్పీ అభినందించారు.



## గుంతల మయంగా మారిన ఇంద్రేశం నుండి దౌల్తాబాద్ వెళ్లే ప్రధాన రహదారి

**• తూతూ మంత్రంగా మరమ్మతులు • కాలం వెళ్లబులుచుతున్న స్థానిక ఎమ్మెల్యే**

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 14 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం ఇంద్రేశం మున్సిపల్ పరిధిలోని ప్రధాన రహదారి పూర్తిగా అస్తవ్యస్తంగా మారింది.ఈ సందర్భంగా పటాన్చెరువు పట్టణ వాస్తవ్యులు సామాజిక కార్యకర్త విజయేందర్ మాట్లాడుతూ ఈ రహదారి గుండా పటాన్చెరు నుండి దౌల్తాబాద్, నరసాపూర్ నియోజకవర్గానికి నిత్యం ప్రయాణికులు ప్రయాణం చేస్తుంటారు. పటాన్ చెరువు ఇస్నాపూర్ పారిశ్రామిక ప్రాంతానికి ఈ గ్రామం నుండే కార్మికులు ప్రయాణం చేస్తారు. పటాన్చెరువు పట్టణం నుండి జిన్నారం దౌల్తాబాద్ చిన్నకంచర్ల పెద్ద కంర్ల బేగంపేట్ హత్నూర గ్రామాలకు ప్రజలు నిత్యం ప్రయాణం కొనసాగిస్తారు అనేకమంది విద్యార్థులు ఈ రహదారి గుండాన్ని ప్రయాణం చేస్తుంటారు ఈ రహదారి గుంతల మయ కావడానికి ముఖ్య కారణం ఇంద్రేశం గ్రామ పరిధిలోని క్రషర్స్ కి టిప్పర్లు రావడమే.ఇంద్రేశం గ్రామ పరిధిలోనే ఉన్నటువంటి క్రషర్ కి అనేకమైన టిప్పర్లు ప్రయాణిస్తుంటాయి.రోడ్డు పూర్తిగా అస్తవ్యస్తంగా మారింది. గత బి ఆర్ ఎస్ పార్టీ నుండి గెలుపొందిన ఎమ్మెల్యే ఈ రోడ్డును పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉంది అలాగే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పట్టించుకోకపోవడం చాలా దారుణం ప్రభుత్వంలో డబ్బులు లేవు అని చెప్తున్నా రేవంత్ రెడ్డి. ప్రభుత్వం నుండి డబ్బులు సాంక్షన్ చేయాల్సిన అవసరం లేదు ఇక్కడ నెలకొన్నటువంటి ఎన్నో పరిశ్రమల నుంచి సిఎస్ఆర్ ఫండ్స్ ఉపయోగించి రహదారులు పాఠశాల భవనాలు పాఠశాల మౌలిక వసతులు పారిశుద్ధ్య పనులు ఎన్నో నెరవేర్చుకోవచ్చు అయినా కూడా వాటి గురించి పట్టించుకోకుండా కాంగ్రెస్ పార్టీలోనే కుమ్ములాటలతో కాలం వెలిబుస్తున్న కాట శ్రీనివాస్ గౌడ్. ప్రస్తుత ప్రభుత్వంలో రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఈ సమస్యలు పట్టించుకోకపోవడం అతిశయోక్తి అని పటాన్చెరువు పట్టణ సామాజిక కార్యకర్త విజయేందర్ ప్రభుత్వాన్ని స్థానిక ఎమ్మెల్యేను కాంగ్రెస్ పార్టీని గత ప్రభుత్వ బిఆర్ఎస్ పార్టీని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో విజయేందర్ తో పాటు బంటి రోహిత్ వివేక్ తదితరులు పాల్గొన్నారు

# సంగారెడ్డి పట్టణ ప్రజల సమస్యలు పట్టించుకోని ప్రభుత్వాలు

**సమస్యలతో కొట్టుమిట్టు లాడుతున్న సంగారెడ్డి పట్టణ ప్రజలు.**

**సిపిఎం పార్టీ సంగారెడ్డి ఏరియా కమిటీ ఆధ్వర్యంలో పర్యటన.**

**సిపిఎం పార్టీ సంగారెడ్డి ఏరియా కార్యదర్శి ఎం,యాదగిరి డిమాండ్.**







**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 12 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి పట్టణములో సమస్యలు పట్టించుకోని ప్రభుత్వాలు సమస్యలతో కొట్టుమిట్టులా డుతున్న సంగారెడ్డి పట్టణ ప్రజలు. వర్షం పడితే ఇంటికి వెళ్లాలంటే భయమేస్తుంది. రోడ్ల వెంబడి వీధిలైట్లు, మురికి కాలువలు సరిగా లేక ఇబ్బంది పడుతున్న 11వ వార్డు పట్టణ ప్రజలు. త్రాగడానికి కూడా మంచినీళ్లు రావడం లేదు ఏమీ తాగాలి మేము అంటున్న ప్రజలు పట్టించుకోని మున్సిపల్ అధికారులని సిపిఎం పార్టీ సంగారెడ్డి ఏరియా కార్యదర్శి ఎం, యాదగిరి అన్నారు ఈ రోజు సిపిఎం పార్టీ సంగారెడ్డి ఏరియా కమిటీ ఆధ్వర్యంలో 11 వార్డులో పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ సంగారెడ్డి ఏరియా కార్యదర్శి యాదగిరి మాట్లాడుతూ జిల్లా కేంద్రమైన సంగారెడ్డి సంగారెడ్డి పట్టణంలో 11వ వార్డులో అనేక సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు గత ప్రభుత్వాలకు ఎన్నిసార్లు చెప్పినా ఈ వార్డు సమస్యలు పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వివరించారని ఆయన అన్నారు వర్షాలు పడితే ఇంటికి వెళ్లాలంటే భయమేస్తుందని అన్నారు రాత్రిపూట కూడా మాకు చాలా ఇబ్బందులు ఉన్నాయని అన్నారు ఇక్కడ అనేక సమస్యలు ఉన్న పట్టించుకోవడంలేదని అన్నారు. గత ప్రభుత్వానికి అనేక సార్లు చెప్పిన ఇక్కడ వచ్చినారు తప్ప మా సమస్య పరిష్కారం కాలేదని ఆయన అన్నారు ఇప్పుడొచ్చిన ప్రభుత్వమైన 11వ వార్డ్ ప్రజల సమస్యలు పరిష్కారం చేయాలని ఆయన ప్రభుత్వానికి డిమాండ్ చేశారు రోడ్లు,వీధిలైట్లు మురికి కాలువలు,తీయడం లేదని అన్నారు వర్షం వలన పిచ్చి మొక్కలు విపరీతంగా లేచి ఇండ్లలోకి దోమలు రావడంతోటి మలేరియా, డెంగ్యూ వ్యాధులకు గురవుతున్నారని ఆయన అన్నారు ఇన్ని సమస్యలున్నా అధికారులు గాని ప్రభుత్వం గని మాత్రం పట్టించుకోకపోవడం చాలా దారుణం అని అన్నారు సంగారెడ్డి పట్టణంలో తాగడానికి మంజీర నీళ్లు రాకపోవడం ఏంటని అన్నారు వెంటనే ప్రభుత్వం స్పందించి 11 వార్డులు నివాసముంటున్న పేద ప్రజలకు మంచినీరు తాగడానికి ఇవ్వాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు, పేరు గొప్ప ఊరు దిబ్బలా ప్రభుత్వం తయారైన తప్ప ప్రజలకు అనుకూలంగా పనిచేయడం లేదని అన్నారు వెంటనే ప్రభుత్వం స్పందించి ప్రజలు కావాల్సిన సమస్యలు పరిష్కరించాలని ఆయన ప్రభుత్వానికి డిమాండ్ చేశారు వీధి వీధిలైట్లు, సరిగా రాక ఇండ్లలోకి పాములు వస్తున్నాయని ఆయన అన్నారు వీధిలైట్లు సరిగా లేవు రాత్రి అయితే చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. సమస్యలన్నీ పరిష్కారం చేయకపోతే భవిష్యత్తులో పోరాటం నిర్వహిస్తామని ఆయన ప్రభుత్వానికి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు శంకర్, రాకేష్ రాములు, రాజ్ కుమార్ బాలరాజు, దుర్గయ్య , ఎలీషా, మల్లేశం, రాజు తదితరులు పాల్గొన్నారు


# అమేద హాస్పిటల్ వారి ఉచిత మెడికల్ శిబిరం.

**మంజీర విజ్ఞాన కేంద్రం కృషి అభినందనీయం.**

**ఉచిత మెడికల్ క్యాంపు, కంటి పరీక్ష ప్రారంభించిన సీఐ వినాయక రెడ్డి.**







**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 12 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా పటాన్చెరులోని శ్రామిక భవన్లో మంజిర విజ్ఞాన కేంద్రం, సిఐటియు ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు, కంటి పరీక్ష అమేధ హాస్పిటల్, అమెరికన్ లేజర్ ఐ హాస్పిటల్ వాళ్ళ సహకారంతో నిర్వహించడం జరిగింది. ఈ ఫ్రీ మెడికల్ క్యాంపును ప్రారంభించడానికి ముఖ్య అతిథిగా పటాన్చెరు సర్కిల్ ఇన్స్పెక్టర్ వినాయక రెడ్డి,రిబ్బెన కట్ చేసి ప్రారంభించి ఆయన మాట్లాడారు, ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ మంజీర విజ్ఞానం కేంద్రం కృషి బాగుందని ఆయన అన్నారు, అలాగే సోషల్ సర్వీస్ లో ముందు ఉండడం అభినందనీయమని అన్నారు ,వైద్యము ఈరోజు లో బాగా కష్టతరమైనదని అన్నారు, ఉచితంగా మెడికల్ క్యాంపులు నిర్వహించడానికి ముందు వచ్చినందుకు ఆమెద హాస్పిటల్ వారికి మరియు అమెరికన్ లేజర్ కంటి హాస్పిటల్ వాళ్లకు ధన్యవాదాలు ఆయన తెలియజేశారు, ప్రతిదీ లాభాలతో చూడాల్సిన అవసరం లేదని, ప్రజలకు సేవ చేయాలి అని అన్నారు, ఉచిత మెడికల్ క్యాంపులను ప్రజలందరూ ఉపయోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆమెద హాస్పిటల్ డాక్టర్ రాజేంద్ర, సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు కే రాజయ్య, నాయకులు అర్జున్, భాసిత్ లు మాట్లాడారు, వారు మాట్లాడుతూ సోషల్ సర్వీస్లలో ముందు ఉంటామని తెలిపారు, గతంలో కూడా అనేక ఉచిత మెడికల్ క్యాంపులో నిర్వహించామని వాళ్ళు అన్నారు. అలాగే సామాజిక బాధ్యతలో భాగంగా టైలరింగ్, కంప్యూటర్, స్పోకెన్ ఇంగ్లీష్ కూడా రాష్ట్రమంతటా, జిల్లాలో కూడా నిర్వహిస్తున్నామని వారు అన్నరూ, సోషల్ సర్వీస్ లో ఏం వి కే మరియు సిఐటియు ముందుంటుందని వారు కలిపారు. ఈ కార్యక్రమంలో సుదర్శన్ రెడ్డి, మూర్తి , సురేష్, వెంకటేశ్, గిరి, నర్సింగరావు,హాస్పిటల్స్ సిబ్బంది రాజేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి సంపూర్ణ సహకారం

**త్వరలో సంక్షేమ సంఘం భవన విస్తరణ:**


**పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 12 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రభుత్వ పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. రామచంద్రపురం డివిజన్ పరిధిలో గల ప్రభుత్వ పెన్షనర్ల సంక్షేమ సంఘం రామచంద్రపురం యూనిట్ సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో నిర్మించిన పెన్షనర్ల సంక్షేమ సంఘం భవనం ప్రస్తుత అవసరాలకు సరిపోవడం లేదని సభ్యులు తన దృష్టికి తీసుకొని రావడం జరిగిందని తెలిపారు. ఈ నేపథ్యంలో ఇదే భవనంలో గల రామచంద్రాపురం ప్రెస్ క్లబ్ సభ్యులతో చర్చించి మరో అంతస్తు నిర్మించేందుకు నిర్ణయం తీసుకోవడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం గ్రౌండ్ ఫ్లోర్ మొత్తాన్ని పెన్షనర్ల సంక్షేమ సంఘానికి కేటాయించడంతోపాటు.. నూతనంగా 30 లక్షల రూపాయలతో నిర్మించబోయే పై అంతస్తులో ప్రెస్ క్లబ్ కు కార్యాలయం నిర్మించి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఇందుకు సంబంధించి అతి త్వరలో పనులు ప్రారంభిస్తామని తెలిపారు. ఎంతో అనుభవం గల ప్రభుత్వ పెన్షనర్లు నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తమ సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేస్తూ అనునిత్యం అండగా నిలుస్తున్న ఎమ్మెల్యే జిఎంఆర్ ను పెన్షనర్ల ఉద్యోగుల సంఘం ఘనంగా సన్మానించింది. ఈ సమావేశంలో రామచంద్రాపురం కార్పోరేటర్ పుష్ప నాగేష్, పెన్షనర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు రామ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాములు, జర్నలిస్టులు దుర్గ వల్లభ్, వాసు, సులేమాన్, శ్రీనివాస్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# పూర్తి పారదర్శకంగా విద్యా వాలంటీర్ల ఎంపిక

**త్వరలో ఎంపికైన అభ్యర్థుల వివరాల ప్రకటన: ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**







**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 12 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాథమిక పాఠశాలల్లో విద్య వాలంటీర్ల ఎంపిక ప్రక్రియను పూర్తి పారదర్శకతతో నిర్వహించినట్లు పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ఆదివారం పటాన్చెరు పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో విద్యా వాలంటీర్ల పోస్టుల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఎంపిక కమిటీ సమక్షంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని 16 విద్యా వాలంటీర్లు. 16 ఆయా పోస్టుల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులతో నేరుగా ఇంటర్వ్యూలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. విద్యా వాలంటరీ పోస్ట్ కోసం ప్రధానంగా ఇంటర్మీడియట్ అర్హతతో పాటు ప్రీ ప్రైమరీ టీచర్ శిక్షణ పూర్తిచేసుకున్న అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. వీటితోపాటు ఒంటరి మహిళ అభ్యర్థులకు అదరపు మార్కులు కేటాయించడం జరుగుతుందని తెలిపారు. ఆయమ్మ పోస్టుల కోసం ఏడవ తరగతి ఉత్తీర్ణతతో కూడిన అభ్యర్థులను ఇంటర్వ్యూలకు ఆహ్వానించడం జరిగిందని తెలిపారు. ఎమ్మెల్యే అధ్యక్షతన ఆయా మండలాల విద్యాశాఖ అధికారులు, తహసిల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ తో కూడిన ఎంపిక బృందం ఆధ్వర్యంలో ప్రక్రియ నిర్వహించినట్లు తెలిపారు. ఎటువంటి సిఫార్సులను అనుమతించకుండా కేవలం మెరిట్ ప్రతిపాదికన అభ్యర్థులను ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. కమిటీ ఆధ్వర్యంలో తయారుచేసిన తుది జాబితాను జిల్లా కలెక్టర్ కు పంపడం జరుగుతుందని తెలిపారు. అతి త్వరలో ఎంపికైన అభ్యర్థుల వివరాలను ఆయా మండల విద్యాశాఖ అధికారుల కార్యాలయంలో ప్రచురించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో అన్ని మండలాల తహసిల్దార్లు, విద్యాశాఖ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

**జష్నే ఈద్ మిలాద్ ఉన్ నబి పురస్కరించుకుని**

## పటాన్‌చెరు పట్టణంలో ర్యాలీ

- పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు, ఎమ్డిఆర్ ఫౌండేషన్ కో-ఫౌండర్,మాదిరి ప్రిథ్వీరాజ్





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 12 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన మిలాద్ ఉన్ నబి అనేది ప్రాఫెట్ మొహమ్మద్ జన్మదినోత్సవాన్ని జరుపుకునే ప్రత్యేక ఉత్సవం. ఇది శాంతి, ప్రేమ, మానవత్వం మరియు పరస్పర గౌరవానికి సంకేతంగా భావించబడుతుంది. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు ఏర్పాటు చేసిన ర్యాలీలో పాల్గొన్న ప్రిథ్వీరాజ్ అన్ని మతాలు, వర్ణాలు, సమాజాల ప్రజలు పరస్పర సహనం, ఐక్యత,సమానత్వం మరియు స్నేహపూర్వక వాతావరణంలో కలిసి జీవించాల్సిన అవసరం గురించి స్పష్టంగా అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. ప్రతి వ్యక్తికి మతం, వర్ణం, భాషను మించి సమాన హక్కులు కలిగి ఉండాలని, పరస్పర గౌరవంతో సమాజంలో శాంతియుత వాతావరణాన్ని అభివృద్ధి చేయాలని ఆయన గుర్తుచేశారు. ప్రిథ్వీరాజ్ ర్యాలీలో పాల్గొన్న వారందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**యాదాద్రి సెప్టెంబర్ 12 (పిసిడబ్ల్యూ న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం లింగరాజుపల్లి గ్రామంలో ఇటీవల భూషి లక్ష్మమ్మ మృతి చెందరూ బీజేపీ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో వారి కుటుంబాన్ని పరామర్శించి 5000 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మెట్టు కృష్ణారెడ్డి, జిల్లా కార్యదర్శి మేడి కోటేష్, మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు అంబోజు అంజయ్య, మండల మహిళా మోర్చా మాజీ అధ్యక్షురాలు ఎడ్ల అనిత సత్తిరెడ్డి,తుమ్మల మల్లారెడ్డి, గ్రామ శాఖ జనరల్ సెక్రెటరీ బోయిని మత్స్యగిరి, ఎర్ర కిరణ్ రెడ్డి, పగిడిపల్లి కొండల చారి,మెట్టు నర్సిరెడ్డి,కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందచేత

**- వైఎస్సార్ ఫౌండేషన్ అధినేత ఎర్ర సోమిరెడ్డి సహకారంతో...**

**యాదాద్రి సెప్టెంబర్ 12 (పిసిడబ్ల్యూ న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం లింగరాజుపల్లి గ్రామం ఇటీవల అకాల మరణం చెందిన భూషి లక్ష్మమ్మ కుటుంబాన్ని బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో వారి కుటుంబాన్ని పరామర్శించి, వైఎస్సార్ ఫౌండేషన్ అధినేత బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు ఎర్ర సోమిరెడ్డి సహకారంతో వారి కుటుంబానికి 10000/- రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు మెట్టు జితేందర్ రెడ్డి,జనరల్ సెక్రెటరీ ఎడ్ల రఘుపతి రెడ్డి,ఎర్ర గోవర్ధన్ రెడ్డి, ఆలేరు యూత్ ప్రధాన కార్యదర్శి ఎర్ర నవీన్ రెడ్డి,మండల సంస్కృతి విభాగం ఉపాధ్యక్షులు బూషి నర్సింగరావులు, భూషి కాశి, భూషి చంద్రయ్య, దుర్గం మల్లేష్, భూషి నగేష్, ఇంజమూరి నాగరాజు, భూషి నరేష్, భూషి మహేష్, భూశి శివ,కార్యకర్తలు , తదితరులు, పాల్గొనడం జరిగింది.

**కావటి ఐలయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్**


**నెక్కొండ,సెప్టెంబర్ 12 (పిసిడబ్ల్యూ న్యూస్):** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం ముదిగొండ గ్రామానికి చెందిన కావటి ఐలయ్య అనారోగ్యంతో మృతిచెందగా మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్,వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమల్,మండల కార్యదర్శి అనుముల శ్రీధర్ రెడ్డి, నర్సంపేట కోర్టు ఏ జి పి బండి శివకుమార్, నెక్కొండ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి,ముదిగొండ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుడు మట్టా బిక్షపతి, జక్కుల సమ్మయ్య,కోటేశ్వర్ మోహన్ రావు, చందర్ రమేష్ తదితరులు మృతదేహన్ని సందర్శించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలియజేసారు.

# టైలర్స్‌కు ఇచ్చిన ఇళ్ల స్థలాలకు రక్షణ కల్పించండి

**ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి ఆదుకోవాలి**


**దౌర్జన్యం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి**

**విలేకరుల సమావేశంలో టైలరింగ్ వర్కర్స్ యూనియన్ మాజీ అధ్యక్షులు ఆవుల నాగేశ్వరరావు**









Khammam MANDAL OFFICE
Rc. No. B.5583 /9 Date 10th July 199 9
**Form of order of Assignment of House Sites in**
Khammam Village / Mandal Khammam
Khammam Dist
Standing Order No. 21 Paragraph 7, Clause (ii)
Sri Valanukonda Venkatalaxmi S/o. Narasimha Rao
R/o Khammam Mandal Khammam District Khammam
Is informed that his application for a house site in the Village of Khammam
Mandal of Khammam has been accepted I he following plot of land measuring 100 Sq yards
survey No. 303 & 304 square yards bounded on the north by road / Plot No. 15
on the east by Road / Plot No. 13 on the south Road / Plot No. Road
and on the west by Road / Plot No. Road has been assigned to him under the provision of Board's Standing order No. 21 Subject to the conditions mentioned below:
Layout site letter Block Number Plot Number 14
**CONDITIONS**
1) That only one house should be built by upon the site.
2) That a Thatched / tilled or terraced biding of the description and menations indioated in the accompanying schedule should be built and compled within a period of Six / Twelve months from the 10th Day of July 199 9
3) That space of 10 feet shall be left vacant both in front and rears of the actual building.
4) That a building of the description and Dimensions specified in the schedule or such other description and dimensions as may be substitude there for with permission previously obtained is not substantiatcly completed within in the time mentioned or a vacant space of 10 feet both in front and rear of the actual building is not left as stipulated in condition (3) or if such a building is errecte and his subsequently abandoned, i.e., left unoccupaied and in disrepair for a period of one year Government shall have right to re-enter forth with and take possission of the said site or the side and building and shall not be liable to pay compensations for and building or other improvement than existing on the land.
5) That the existing and customary rights of Government and the public in roads and paths and rivers Streemers and channack runuing through or bounding the land are reserved and are in no way effected by the grant and the right of Government shall be reserved to all gold and minerals or coal and stone or rock containing or supporied to contain gold or other minerals or coal and the assignee shall not be at liberty to week the sand gold or other minerals or could except on permission or licence duly obtained from Government. Government also reserve to them selves or person authorised by them the proper neccessary for onking of the mineral such as the full and free liberty and such rigres ingree. egress and regress etc., as detailed in part will of the model from of Mining lease in appendix IX chapter VIII of the Madras mining Manual Subject to the payment or pendering or compensation to the surface owner for all damages that he may substain by the exercise of such rights.


**ఖమ్మం, సెప్టెంబర్ 14 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** ఖమ్మంలోని శ్రీనివాస్ నగర్ లో టైలరింగ్ వర్కర్స్ యూనియన్ సభ్యులకు ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్ల స్థలాలకు రక్షణ కల్పించాలని, ప్రభుత్వ హామీ మేరకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని టైలరింగ్ వర్కర్స్ యూనియన్ మాజీ అధ్యక్షులు ఆవుల నాగేశ్వరరావు కోరారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆవుల నాగేశ్వరరావు, యూనియన్ సభ్యులు మాట్లాడుతూ.. ఖమ్మం నగరంలోని శ్రీనివాస్ నగర్ కు చెందిన టైలరింగ్ వర్కర్స్ కు 303, 304 సర్వే నెంబర్లలో 108 మందికి అప్పటి అర్బన్ ఎమ్మార్వో పట్టాలు ఇచ్చారని తెలిపారు. అట్టి స్థలములో ఇండ్లు నిర్మించుకోవడానికి ఎలక్ట్రిసిటీ కానీ, రోడ్లు కానీ, వాటర్ సౌకర్యం కాని లేకపోవడంవల్ల కొంత ఆలస్యమైందన్నారు. అయినప్పటికీ కొంతమంది ఎంతో ఖర్చుచేసి 30 ఇండ్లు, 80 బేస్మెంట్స్ నిర్మించుకున్నారని తెలిపారు. ఇళ్ల స్థలాలకు ఎటువంటి సంబంధంలేని అమృతం శ్రీనివాస్ అర్ధరాత్రి ప్రొక్లైన్లతో కట్టిన ఇండ్లు, బేస్మెంట్స్ అన్ని కూల్చివేశాడని ఆవేదన వ్యక్తం చేశారు. అది స్థలంలో అర్ధరాత్రి మట్టి పోశారని వాపోయారు. అదేవిధంగా మళ్ళీ నిర్మించుకున్న ఇండ్లను కూడా కూల్చివేశారని తెలిపారు. పోలీస్, రెవిన్యూ అధికారులకు పదే పదే ఫిర్యాదు చేసిన కాలయాపన చేస్తున్నారే తప్ప పట్టించుకోవటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అమృతం శ్రీనివాస్ కు చెందిన కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు హల్ చల్ చేస్తున్నారని తెలిపారు. ఇట్టి విషయమై ఇందిరమ్మ ఇండ్ల కోసం మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్ళామని సహాయం చేస్తానని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. జిల్లా అధికారులు సమగ్ర విచారణచేసి ప్రభుత్వం ఇచ్చిన లే-అవుట్ మ్యాప్ కు ఆధారంగా హద్దులు నిర్ణయించి మా ఇళ్ల స్థలాలు మాకు అప్పగించి న్యాయం చేయాలని వారు వేడుకున్నారు. ఈ విలేకరుల సమావేశంలో సిహెచ్.ఎం సుశీల, వి. నరసింహారావు, రచ్చ రామారావు, ఎం.ఎస్ కుమార్, కళావతి, వి. వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.


---

# అధికారుల నిర్లక్ష్యంతో గుర్తుర్ రామసముద్రం చెరువు లూటీ కావాల్సిందేనా?

- **10 సంవత్సరాలుగా ఇదే తంతు కొనసాగుదన్న గ్రామస్తులు?.**
- **ముత్తడి కింద బుంగ పడిన ప్రాంతం.**
- **వృధాగా వాగులో వెళుతున్న నీరు.**


**ప్రభుత్వాలు మారినా పట్టించుకునేది ఎవరు?.**











**తొర్రూరు ప్రతినిధి, సెప్టెంబర్ 14(పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రభుత్వాలు మారుతే గ్రామాల తలరాతలు మారుతాయి అని అంటారు. ఈ గ్రామ చెరువు గత పది సంవత్సరాలుగా అభివృద్ధికి నోచుకోక అధికారుల నిర్లక్ష్యంతో గ్రామ చెరువులోని నీరు ప్రతి సంవత్సరం లూటీ అవుతూనే ఉంది. గత ప్రభుత్వంలో మరమ్మత్తులు చేపడతారని ఎదురు చూసిన గ్రామ ప్రజలు, రైతులు 10 సంవత్సరాలుగా ఎదురు చూసి నిరాశకు గురయ్యారు. పలుమార్లు మాజీ మంత్రి కి విన్నవించిన చెరువు పై శ్రద్ధ చూపలేదని గ్రామస్థులు కొందరు ఆవేదన వ్యక్తం చేశారు. గుర్తుర్ గ్రామానికే కాకుండా కుందూరు సోమవారం రెండు గ్రామాలకు ఒకే చెరువు కావడంతో వేసవి కాలం వచ్చేసరికి చెరువులో నీరు లేకుండా పోతుందని మత్స్యకారులు కూడా చెరువులో వేసిన చేపలకు సరైన నీరు లేకుండా పోతుందని వారు కూడా అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికలొచ్చి ప్రభుత్వం మారినప్పటికీ కూడా రామసముద్రం చెరువు పై ఎవరు కూడా శ్రద్ధ కనబరచడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మహబూబాబాద్ జిల్లా, తోరూర్ మండల లోని గుర్తురు గ్రామ రామ సముద్రం చెరువు మత్తడి కింద భారీ బుంగ ఏర్పడి మీరు పూర్తిగా వృధాగా వెళుతూ ఆకేర్లో కలుస్తుందని ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి చొరవ తీసుకొని అధికారులకు ఆదేశాలు ఇవ్వాల్సిందిగా గ్రామస్తులు కోరుతున్నారు. గుర్తురు రామసముద్రం చెరువుకు నిధులు మంజూరు చేసి వృధాగా వెళుతున్న నీటిని అరికట్టాలని గ్రామ రైతులు ఎమ్మెల్యేను వేడుకుంటున్నారు. ఇది ఇలాగే కొనసాగితే మత్తడి కింది ప్రాంతం పూర్తిగా కొట్టుకుపోయే అవకాశాలు ఉన్నాయని అధికారులు ఒకసారి ఈ ప్రాంతాన్ని పరిశీలించి మత్తడి లోపల నుండి కాకపోయినా బయటి ప్రాంతం నుండి సిమెంటుతో దిమ్మెలు కట్టి నీటిని అరికట్టే విధంగా చూడాలని కోరుతున్నారు. ఈ చెరువుకు భారీ నిధులతో పనులు చేపట్టాల్సిన అవసరం ఉంది. అధికారులు ముత్తడి ప్రాంతానికి వెళ్లాలి అనుకుంటే చెరువుగట్లపై జెసిబి తో పిచ్చి మొక్కలను తొలగిస్తే తప్ప మత్తడి ప్రాంతానికి వెళ్లలేని పరిస్థితి ఉంది.

---




## శ్రీ నగర్ కాలనీ అధ్యక్షులు దండు సంతోష్ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్‌కు విశేష స్పందన

- **ప్రజలు వైరల్ ఫీవర్‌తో జాగ్రత్త ఉండాలి**

**ఉప్పల్ సెప్టెంబర్ 15 (పిసిడబ్ల్యూ న్యూస్):**రామంతపూర్ డివిజన్ శ్రీనగర్ కాలనీ అధ్యక్షుడు దండు సంతోష్ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దండు సంతోష్ మాట్లాడుతూ కాలనీ ప్రజల కోసం హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగిందని ప్రతి ఒక్కరు ఆరోగ్యంతో ఉండాలని రాయల్ చారిటబుల్ ట్రస్ట్ వైద్యుల బృందంతో షుగర్, బీపీ, ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమానికి రామంతపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారి శ్రీవాణి వెంకట్ రావు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా బండారి శ్రీవాణి మాట్లాడుతూ కాలనీ వాసులు వైరల్ ఫీవర్ తో జాగ్రత్తగా ఉండాలని అంటువ్యాధులు ప్రబలకుండా చుట్టుప్రక్కల శుభ్రంగా ఉంచుకోవాలని, నీటిని నిలువ చేయకుండా దోమలు వాలకుండా చుట్టుపక్కల శుభ్రంగా ఉంచుకోవాలని, నేటి యువత సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు నిర్వహించాలని హెల్త్ క్యాంపు నిర్వహించిన దండు సంతోష్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మజీద్, అడ్వైజరీ సభ్యులు జలీల్ పాషా, ఆనందరావు, జంగారెడ్డి, బ్రహ్మం, పెంటయ్య, ఉదయ్, లక్ష్మీనారాయణ, జిత్తు, ఎమ్మెస్ యాదవ్, రాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మత్ పాషా, వైస్ ప్రెసిడెంట్ పాశం బాలరాజు, కార్యదర్శి వంశీ, సురేష్, మరియు కాలనీవాసులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్ ద్వారా 10321 కేసులు పరిష్కారం: వరంగల్ పోలీస్ కమిషనర్




**హన్మకొండ సెప్టెంబర్ 14(పిసిడబ్ల్యు న్యూస్):** వరంగల్ పోలీస్ కమిషనరేట్ వ్యాప్తంగా జాతీయ లోక్ అదాలత్ కు విశేష స్పందన లభించింద ని, వీటి ద్వారా 10321 కేసులు పరిష్కార మయ్యాయని, సైబర్ క్రైమ్ కేసుల్లో 83 లక్షలకు పైగా రిఫండ్ మొత్తాన్ని బాధితులకు అంద జేయాల్సిందిగా కోర్టు ఉత్తర్వులు జారీ వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. జాతీయ మెగా లోక్ అదాలత్ ద్వారా రాజీకి అవకాశం ఉండి పరిష్కరించిన మొత్తం కేసుల్లో కేసుల్లో ఎఫ్ఐఆర్ కేసులు -1079, ఈ పెట్టి కేసులు -6012, డ్రంకెన్ అండ్ డ్రైవ్ మరియు, మోటార్ వెహికల్ చట్టం కేసులు-3003, సైబర్ కేసులు -227 పరిష్కరించడం ద్వారా బాధితులకు సంబంధించి వివిధ బ్యాంక్ ఖాతాల్లో నిలుపుదల చేసిన 83,48,202 రూపాయలు బాధితులకు అంద జేశాల్సిందిగా కోర్టు ఉత్తర్వులు వెలుబడించిందని తెలిపారు. రాజీ మార్గం రాజ మార్గమని, లోక్ అదాలత్ ద్వారా ఇరు వర్గాలకు న్యాయం జరుగుతుందని అవగాహన కల్పించి కేసుల పరిష్కారానికి కృషి చేసిన పోలీస్ అధికారులను, సిబ్బంది పోలీస్ కమిషనర్ అభినందించారు. లోక్ అదాలత్ సద్వినియోగం సహకరించిన న్యాయ వాదులు, కక్షిదారులు, న్యాయ సేవాధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## వర్ధంతి కార్యక్రమానికి హాజరైన మార్కెట్ చైర్మన్ హరీష్ రెడ్డి

**- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్**



**నెక్కొండ సెప్టెంబర్ 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం అప్పలరావుపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిప్పని రమేష్ భార్య ప్రథమ వర్ధంతి కార్యక్రమానికి హాజరై చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించిన మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరిష్ రెడ్డి, నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరి ప్రసాద్ మండల ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, నెక్కొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈదునూరు సాయి కృష్ణ,నాయకులు ఈదునూరి ప్రభాకర్ అప్పలరావుపేట కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## దసరా ఉత్సవ కమిటీ అధ్యక్షులుగా గౌని యాదగిరి





**నరసింహుల పేట సెప్టెంబర్ 15 (పిసిడబ్ల్యూ న్యూస్):**మండల కేంద్రంలో ఆదివారం హైస్కూల్లో దసరా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కమిటీ అధ్యక్షులుగా గౌని యాదగిరి నియమించినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఉపాధ్యక్షులుగా ఆవుల మహేష్ ప్రధాన కార్యదర్శి కాసా యాకయ్య కోశాధికారి దోమల యాక స్వామి కార్యదర్శి కొమిర యాకస్వామి.సభ్యులు ఎర్ర వెంకటరమణ నర్సయ్య గుండాల భిక్షం. యాకస్వామి. ఆగు తోట నరేష్ వెంకట్ రెడ్డి తోపాటు తదితరులు పాల్గొన్నారు

## ఇంటర్ డిస్ట్రిక్ట్ లెవెల్ కబడ్డి పోటీలకు క్రిష్ణవేణి విద్యార్థి మత్యగిరి ఎంపిక




**రామన్నపేట సెప్టెంబర్ 15 (పిసిడబ్ల్యూ న్యూస్):**మండల కేంద్రంలోని క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్ కు చెందిన విద్యార్థి మెడబోయిన మత్యగిరి అండర్ 14 జిల్లా స్థాయి కబడ్డీ పోటీలలో పాల్గొని ఇంటర్ డిస్ట్రిక్ట్ లెవెల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల కరెస్పాండెంట్ గంగుల నరేందర్ రెడ్డి తెలిపారు. మొదట మండల స్థాయిలో జరిగిన పోటీలలో పాల్గొని జిల్లా స్థాయికి ఎంపికై, 13న వలిగొండ మండలం పులిగిల్ల లో జరిగిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి కబడ్డీ పోటీలకు మత్యగిరి ఎంపికైనట్లు ఆయన తెలిపారు. ఇంటర్ డిస్ట్రిక్ట్ లెవెల్ కబడ్డి పోటీలకు ఎంపికైన మత్యగిరిని, పాఠశాల పిఈటీ ప్రవీణ్ కుమార్ ను పాఠశాల ప్రిన్సిపాల్ బి. యాదగిరి, డైరెక్టర్ జె. మణి తో పాటు ఉపాధ్యాయులు రషీద్,మురళి, మల్లేష్, శ్రీనివాస్, ఆలీం, పూనం, ఉమారాణీ, లక్ష్మీదేవి, మహాలక్ష్మి, లావణ్య, ఫరియా, వినోద, విజయలక్ష్మి, శ్రావణి, మమత, కరుణ, చైతన్య, మాధవి, శైలజ తదితరులు అభినందించారు.


## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం...

**రామన్నపేట సెప్టెంబర్ 15 (పిసిడబ్ల్యూ న్యూస్):**రామన్నపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుకున్న 1986 - 87 ఎస్ ఎస్ సి బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం మండల కేంద్రంలోని మల్లికార్జున ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా 39 సంవత్సరాల తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు ఒకరికొకరు ఆలింగనం చేసుకుంటూ యుగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. నాటి సంగతులను జ్ఞాపకం చేసుకుంటూ మాట్లాడుకున్నారు. పూర్వ విద్యార్థులందరూ ఒకరికొకరు సహాయ సహకారాలు అందించడానికి తీర్మానించారు. ఈ కార్యక్రమంలో 70 మంది పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



# తొర్రూర్ బస్టాండ్‌లో వీరి సేవలు అమోఘం అంటున్న ప్రయాణికులు





**• విధినిర్వహణలో వారికి వారే సాటి అంటున్నారు • వారి ఓర్పు,సహానం ప్రయాణికుల పట్ల ఆదరాభిమానం, ప్రతి ఒక్కరిలో కలుపుగోలుతనం**






**తొర్రూరు ప్రతినిధి, సెప్టెంబర్ 14(పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రగతి చక్రం ప్రయాణికులకు బలం. ప్రగతి చక్రాన్ని పై స్థాయి వరకు తీసుకువెళ్లాలని ఆలోచన కొందరిలోనే ఉంటుంది. ప్రయాణికుల పట్ల ఆదరాభిమానం చూపటం, డ్రైవర్, కండక్టర్ల పట్ల స్నేహభావంగా మెదలడం చిరునవ్వుతో ప్రయాణికులను పలకరించడం ఇది నాది నా సంస్థ అభివృద్ధి కోసమే పనిచేసే విధంగా ప్రతినిత్యం ప్రయాణికులకు అందిస్తున్న సేవలు అమోఘమని ప్రయాణికుల పట్ల స్నేహభావంగా మెదులుతూ తొర్రూరు టీజీఎస్ ఆర్టీసీ బస్టాండ్ లో ఎలాంటి అలజడులు కాకుండా ప్రతి బస్సు వద్దకు వెళ్లి ఈ బస్సు ఎటు వెళ్తుందో వృద్ధులకు విద్యార్థులకు దగ్గరుండి బస్సు ఎక్కిస్తూ ప్రయాణికుల ఆదరాభిమానాన్ని చురగొంటున్నారు వీరిద్దరు. ఉదయం విధులకు హాజరైన దగ్గర నుండి రాత్రి చివరి బస్సు వెళ్లే వరకు ప్రయాణికుల పట్ల వీరిద్దరూ పడే తపన మాటల్లో వెలకట్టలేనిది. చిన్న ఉదాహరణ చూడండి ఒక విద్యార్థిని ఉప్పల్ ఎక్స్ రోడ్డు నుండి మహబూబాబాద్ వెళ్లేందుకు సూపర్ లగ్జరీ బస్సులో తొర్రూరు చేరుకుంది. 7:30 కి వెళ్లాల్సిన మహబూబాబాద్ బస్సు వెళ్లిపోగా రాత్రి 7:40కి ఆ విద్యార్థిని హైదరాబాద్ నుండి తొర్రూర్ చేరుకుంది అదే సమయంలో విధి నిర్వహణలో అక్కడ ఉన్న కంట్రోలర్ బోనగిరి సోమన్న, స్టేషన్ మేనేజర్ సుధా గాని మల్లికార్జున్ ప్రయాణికుల పట్ల చూపిన వారి ఆదరాభిమానం తొర్రూరు టీ జి ఎస్ ఆర్ టి సి బస్టాండ్ లో ఆ విద్యార్థిని ఒంటరిగా వదిలివేయకుండా ఎంతో శ్రమైనా ఓర్చుకొని ఒక ప్రైవేటు ఆటోను మాట్లాడి మహబూబాబాద్ కి వెళ్లాల్సిన మరో నాలుగురు మహిళ ప్రయాణికులను 900 రూపాయలు వారి జేబులోనుండి వారి జేబులోనుండించి ఆటో డ్రైవర్ కి అన్ని రకాల సలహాలు, సూచనలు వారిని మహబూబాబాద్ లో సురక్షితంగా దింపేలా ఎప్పటికప్పుడు క్షేమ సమాచారాలు తెలుసుకుంటూ వారిని చేరవేశారు. ఇది ఒకటి ఉదాహరణకి ఇలాంటి సంఘటనలు మరెన్నో ప్రయాణికుల పట్ల బస్సుల సమాచారాలను తెలుపుకుంటూ ప్రయాణికులకు కావలసిన బస్సుల సమాచారాన్ని చేరవేస్తూ ప్రయాణికుల ఆదరాభిమానాలు చూరగొంటున్నారు. టిజి ఎస్ ఆర్ టి సి ప్రయాణికుల సేవల పట్ల మీరు చేస్తున్న కృషికి మేము కూడా అభినందించాల్సిన అవసరం ఎంతో ఉంది. వరంగల్ రీజినల్ మేనేజర్, తొర్రూర్ డిపో మేనేజర్, నర్సంపేట డిపో మేనేజర్, మహబూబాబాద్ డిపో మేనేజర్ ప్రయాణికులు కోరుకునేది ఒక్కటే. సుదూర ప్రాంతాల నుండి తొర్రూరు చేరుకునే ప్రయాణికులకు చివరి బస్సు 7:30 కి కావడంతో తొర్రూరు బస్టాండ్ లో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు మహిళా ప్రయాణికులు,వృద్ధులు. నర్సంపేట, మహబూబాబాద్, తోరూర్ డిపో మేనేజర్లు ఈ రూట్లో వెళ్లే చివరి బస్సులను 20 నిమిషాలు ఆలస్యంగా నడిపితే అందరికీ ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రయాణాలు చేసుకునే విధంగా వీలుంటుందని ప్రయాణికులు డిపో మేనేజర్లను వేడుకుంటున్నారు. ఇక్కడ నుండి వేరే ప్రైవేట్ వాహనాలు వెళ్లే పరిస్థితి లేదు కనుక ఒకసారి మీరు ఆలోచన చేసి 15 నిమిషాల ఆలస్యంగా వెళ్లేందుకు చివరి బస్సులను నడిపించే విధంగా చూడాలని ప్రయాణికులు కోరుతున్నారు.

# హుజురాబాద్‌కు చెందిన బ్రహ్మశ్రీ సత్యం గౌడ్‌కు 'విశ్వ గురువు' జాతీయ పురస్కారం







**హుజురాబాద్,సెప్టెంబరు14(పీసీడబ్ల్యూ న్యూస్):** కవి, రచయిత, తత్వవేత్త, ఆధ్యాత్మిక గురువు బ్రహ్మశ్రీ డాక్టర్ నాగుల సత్యం గౌడ్‌కు 'విశ్వ గురువు' జాతీయ పురస్కారం లభించింది. సమాజానికి ఆయన చేసిన విశేష సేవలు, ఆధ్యాత్మిక బోధనలు, ప్రేరణాత్మక రచనలను గుర్తించి ఈ పురస్కారాన్ని అందజేశారు.తెలుగు ఇండియన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ మరియు శ్రీ విరాట్ విశ్వకర్మ విజ్ఞాన ఆధ్యాత్మిక ధార్మిక కళా పరిషత్ జాతీయ సంస్థలు సంయుక్తంగా శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం - 2025 సందర్భంగా ఈ పురస్కారాన్ని ప్రదానం చేశాయి. ఈ కార్యక్రమం హుస్నాబాద్‌లోని శ్రీ రాజ్యలక్ష్మి కాన్వెంట్స్ హాల్‌లో ఆదివారం ఘనంగా జరిగింది.ఈ వేడుకలో సత్యం గౌడ్‌ను పట్టు శాలువతో సత్కరించి, గురు కిరీటం ధరింపజేసి, జ్ఞాపికను అందజేశారు. సిద్దిపేట గ్రంథాలయ చైర్మన్ లింగమూర్తి, డాక్టర్ కాళీ జగన్నాథం, పోలోజ్ రాజ్ కుమార్, గురూజీ వీరధర్మరాజు స్వామి, కడెం లింగయ్య, కౌన్సిలర్ జ్యోతి తదితర ప్రముఖులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడిన అతిథులు... సత్యం గౌడ్ తన రచనలు, సెమినార్ల ద్వారా ఎంతోమంది విద్యార్థులకు మార్గదర్శనం చేస్తూ, వారి ఉన్నతికి కృషి చేస్తున్నారని కొనియాడారు. ఆయన సామాజిక రచనలు, ఆధ్యాత్మిక బోధనలు సమాజానికి ఎంతో ఉపయోగపడుతున్నాయని తెలిపారు.అనంతరం, 'విశ్వ గురువు' పురస్కారం అందుకున్న డాక్టర్ సత్యం గౌడ్ మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ సేవాభావం అలవర్చుకొని, సమాజ సేవలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మానవ జన్మను సార్ధకం చేసుకోవడానికి సత్యం, మనస్సాక్షిగా జీవించాలని సూచించారు. అంటరాని స్వర్గాన్ని వదులుకుని, ఎవరికీ హాని చేయకుండా జీవించాలని, ఆధ్యాత్మిక చింతనతో మనసును ప్రశాంతంగా ఉంచుకోవాలని చెప్పారు. కవులు, రచయితలు, కళాకారులు, విద్యావేత్తలు, డాక్టర్లు, వివిధ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# సౌత్ ఇండియా ఓపెన్ నేషనల్ కరాటే ఛాంపియన్‌షిప్‌లో హుజూరాబాద్ విద్యార్థుల సత్తా...




**హుజూరాబాద్,సెప్టెంబర్14(పీసీడబ్ల్యూ న్యూస్):** గ్లోబల్ షోటోకాన్ కరాటే-డో ఇండియా కరీంనగర్ జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్కే జలీల్ ఆధ్వర్యంలో శిక్షణ పొందుతున్న హుజూరాబాద్ విద్యార్థులు కరాటేలో తమ ప్రతిభను చాటారు. కరీంనగర్‌లోని మహాలక్ష్మి సాయి గార్డెన్‌లో జరిగిన సౌత్ ఇండియా ఓపెన్ నేషనల్ కరాటే ఛాంపియన్‌షిప్‌లో పాల్గొని అనేక పతకాలను సాధించారు. **పోటీలలో పతకాలు సాధించిన విద్యార్థుల వివరాలు:** ఎస్కే షాదుల్లా బాబా (అండర్-12 స్పారింగ్ విభాగం): రజత పతకంసిహెచ్ సాయి చరణ్ (13 సంవత్సరాల కటాస్ విభాగం): స్వర్ణ పతకంమొహమ్మద్ అబ్దుల్ అమాన్ (9 సంవత్సరాల కటాస్ విభాగం): రజత పతకంఎండి తస్లీమ్ (9 సంవత్సరాల బాలికల కటాస్ విభాగం): రజత పతకంజున్ను కావ్య (14 సంవత్సరాల కటాస్ విభాగం): కాంస్య పతకంఓ. సన్నిహిత (14 సంవత్సరాల కటాస్ విభాగం): కాంస్య పతకంగౌసియా ఫాతిమా (8 సంవత్సరాల కటాస్ విభాగం): స్వర్ణ పతకంపి. వేదాంశీ (7 సంవత్సరాల విభాగం): స్వర్ణ పతకంపతకాలు సాధించిన విద్యార్థులను అభినందించిన తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్, కరాటే మాస్టర్ ఎస్కే జలీల్‌ను ప్రశంసించారు. కరాటేను ఒక వృత్తిగా ఎంచుకుని, ఎంతోమంది విద్యార్థులను తీర్చిదిద్దుతున్న ఆయన కృషిని కొనియాడారు. కరాటే విద్య శరీర ధారుఢ్యంతో పాటు మానసిక వికాసాన్ని, ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుందని, ముఖ్యంగా బాలికలు తమను తాము రక్షించుకోవడానికి, ధైర్యంగా ముందుకు సాగడానికి ఇది ఎంతగానో సహాయపడుతుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం జిల్లా నాయకులు కొలిపాక సమ్మయ్య, కాంగ్రెస్ నాయకులు ఉప్పు శ్రీనివాస్, అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ మాజీ అధ్యక్షులు ఖలీద్ హుస్సేన్ కూడా పాల్గొని విద్యార్థులను, మాస్టర్‌ను అభినందించారు.



## ఉచిత కంటి పరిక్ష శిబిరం

**రామన్నపేట సెప్టెంబరు14(పీసీడబ్ల్యూ న్యూస్):**కొమ్మాయిగూడెం గ్రామప్రజలందరికితెలియజేయునది ఏమనగా శ్రీనేత్రాలయ కంటి ఆసుపత్రి సంతోష్ నగర్ బ్రాంచ్ వారి సౌజన్యంతో కృష్ణ గౌడ్ గ్రామ పెద్దల సహాయ సహకారాలతో కొమ్మాయి గూడం గ్రామం కమ్యూనిటీ హాల్లో ఉచిత కంటి పరీక్ష 14/09/25 ఆదివారం ఉదయం 9 గంటల నుండి 1 30 గంటల వరకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించడం జరిగినది గ్రామ ప్రజలందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడం జరిగినది అవసరమున్నవారికి డాక్టర్ సలహ ప్రకారం దగ్గర చూపు తక్కువ ఉన్న వారికి అద్దాలు కృష్ణగౌడ్ ఇవ్వడం జరిగినది. వారికి గ్రామ ప్రజలు కృతజ్ఞత తెలిపినారు

## సహో పాత్రికేయ మిత్రుడు జర్నలిస్ట్ సాక్షి రఘును పరామర్శించిన టిడబ్ల్యూజేఎఫ్ సభ్యులు



**షాద్ నగర్,సెప్టెంబరు14(పీసీడబ్ల్యూ న్యూస్):** గత వారం కింద రోడ్డు ప్రమాదంలో గాయపడిన కేశంపేట మండలం సాక్షి రిపోర్టర్ రఘునందన్ ను టీయూడబ్ల్యూజేఎఫ్ షాద్ నగర్ డివిజన్ జర్నలిస్టు సభ్యులు పరామర్శించారు.షాద్ నగర్ పట్టణంలోని బుగ్గరెడ్డి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రఘునందన్ ను కలసి,పరామర్శించి,ఆరోగ్యం గురించి తెలుసుకున్నారు.త్వరగా కోలుకుని, మళ్ళీ యధావిధిగా తన విధిని నిర్వహించాలని కోరుకుంటున్నారు. రోడ్డు పై వెళ్ళేటప్పుడు జాగ్రత్త పాటించాలని కోరారు. పాత్రికేయుడిని కలిసిన వారిలో జర్నలిస్టులు రాకేష్,పోలీసు నిఘా క్రిష్ణ, మహేష్, జగన్, బాలు.తదితరులు ఉన్నారు.

## షాద్ నగర్‌లో ఘనంగా బూర్గుల వర్ధంతి కార్యక్రమం

**షాద్ నగర్,సెప్టెంబరు14(పీసీడబ్ల్యూ న్యూస్):** హైదరాబాదు రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణ రావు వర్ధంతి సందర్భంగా వారికి నివాళులు అర్పించిన షాద్ నగర్ తాలూకా జాయింట్ యాక్షన్ కమిటీ.. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న షాద్ నగర్ జేఏసీ చైర్మన్ ఎం.జనార్ధన్, టీజీ శ్రీనివాస్,జేఏసీ వైస్ చైర్మన్ మరియు మార్కెట్ కమిటీ డైరెక్టర్ టి.కరుణాకర్, జేఏసీ కన్వీనర్ నక్క బాల్ రాజ్ యాదవ్, వీరేష్, మంచి రేవుల అశోక్,గోర్ల రాము, జూపల్లి చంద్రశేఖర్ తదితరులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.

# మిరాయ్‌లో ప్రభాస్ వాయిస్ కోసం ఏఐ వాడారంటూ ప్రచారం

టాలీవుడ్ లేటెస్ట్ సెన్సేషన్ మూవీ "మిరాయ్" సినిమాకు సంబంధించి ఓ ఆసక్తికర విషయం ఇప్పుడు ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. ఈ సినిమా ఆరంభంలో వినిపించిన ప్రభాస్ వాయిస్ ఓవర్ అభిమానులను, ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది. కానీ తాజాగా, ఆ వాయిస్ ప్రభాస్ ఒరిజినల్ వాయిస్ కాదు అన్న వార్తలు జోరుగా వైరల్ అవుతున్నాయి. సినిమా స్టార్టింగ్‌లో కథా నేపథ్యాన్ని పరిచయం చేసే భాగంలో ప్రభాస్ గళం వినిపించింది. ఇది అభిమానులకు ఒక థ్రిల్‌లా అనిపించిందన్న సంగతి నిజమే. కానీ ఆ వాయిస్‌ను ఏఐ టెక్నాలజీ ద్వారా రీక్రియేట్ చేశారని ఫిల్మ్ నగర్ టాక్. ప్రభాస్ అనుమతితోనే ఈ పనిని చక్కగా ప్లాన్ చేసి, చాలా నాణ్యతతో ఫినిష్ చేశారని సమాచారం.ప్రభాస్ వాయిస్ డెలివరీ గురించి అభిమానులకి క్లారిటీ ఉంది. అయితే మిరాయ్‌లో వినిపించిన వాయిస్ చాలా క్లియర్‌గా, స్పీడ్‌గా, మృదుత్వంతో సాగింది. దీంతో ఇది ప్రభాస్ నిజమైన వాయిస్ కాదేమో? అనే అనుమానాలు మొదలయ్యాయి. ఇప్పుడు వినిపిస్తున్న టాక్ క్లియర్‌గా, స్పీడ్‌గా, మృదుత్వంతో సాగింది. పకారం, ఇది ఏఐ వాయిస్ జనరేషన్‌తో రూపొందించబడినదే అని అంటున్నారు. ఇంట్రెస్టింగ్ విషయం ఏంటంటే%ా% మిరాయ్ సక్సెస్ మీట్‌లో



చిత్రబృందం మాత్రం ఈ విషయాన్ని ఓపెన్ చేయలేదు. అందరూ "ప్రభాస్ గారికి థ్యాంక్స్" అని మాట్లాడినప్పటికీ, ఏఐ వాడారని ఎక్కడా స్పష్టత ఇవ్వలేదు. కానీ సినీ నిపుణులు చెబుతున్నది ఏంటంటే, వాయిస్ టోన్, డెలివరీ అంతా ఏఐతోనే జరిగిందని అంటున్నారు. ఇక చిత్రంలో రానా క్యామియో చేయగా, నిధి స్పెషల్ సాంగ్ చేసిందట. కాని నిధి అగర్వాల్ స్పెషల్ డాన్స్ నెంబర్ కట్ చేసినట్టు సమాచారం. ప్రస్తుతం చిత్ర బృందం ఈ విషయంపై స్పందించలేదు. కానీ అభిమానులు, టెక్ ఎక్స్‌పర్ట్స్ మాత్రం ప్రభాస్ వాయిస్ కచ్చితంగా ఏఐ టూల్స్ సహాయంతో రూపొందించారని అంటున్నారు. ఇక మిరాయ్ ఇప్పుడు బాక్సాఫీస్ దగ్గర వసూళ్ల వర్షం కురిపిస్తుంది. చిత్రానికి అంతటా పాజిటివ్ రెస్పాన్స్ వస్తుంది. ఈ క్రమంలో కలెక్షన్స్ కూడా పెరుగుతూ పోతున్నాయి.

# మిరాయ్ సినిమాతో సెన్సేషన్

ప్రస్తుతం బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతున్న సినిమా మిరాయ్. ఎలాంటి అంచనాలు లేకుండా విడుదలై భారీ విజయాన్ని అందుకున్న ఈ సినిమాకు ఆడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ వస్తుంది. ప్రస్తుతం ఈ సినిమాలో నటించిన హీరోయిన్ రితికా నాయక్ గురించి తెలుసుకోవడానికి నెటిజన్స్ ఇంట్రెస్ట్ చూపిస్తున్నారు.ప్రస్తుతం తేజ సజ్జా నటించిన మిరాయ్ చిత్రానికి థియేటర్లలో మంచి రెస్పాన్స్ వస్తుంది. ఇందులో మంచు మనోజ్, శ్రియా కీలకపాత్రలు పోషించారు. అలాగే కథానాయికగా రితికా నాయక్ అదరగొట్టింది. అందం, అభినయంతో కట్టిపడేసింది ఈ ముద్దుగుమ్మ. ప్రస్తుతం తేజ సజ్జా నటించిన మిరాయ్ చిత్రానికి థియేటర్లలో మంచి రెస్పాన్స్ వస్తుంది. ఇందులో మంచు మనోజ్, శ్రియా కీలకపాత్రలు పోషించారు. అలాగే కథానాయికగా రితికా నాయక్ అదరగొట్టింది. అందం, అభినయంతో కట్టిపడేసింది ఈ ముద్దుగుమ్మ .దీంతో ఆమె గురించి తెలుసుకోవడానికి నెటిజన్స్ తెగ సెర్చ్ చేస్తున్నారు. 27 అక్టోబర్ 1997న ఢిల్లీలోని ఒక మధ్యతరగతి ఒడియా కుటుంబంలో జన్మించింది ఈ అమ్మడు. ఢిల్లీ పోలీస్ పబ్లిక్ స్కూల్‌లో పాఠశాల విద్యను అభ్యసించి, ఆపై మాస్టర్స్ కోసం ఢిల్లీ విశ్వవిద్యాలయంలో చేరింది.దీంతో ఆమె గురించి తెలుసుకోవడానికి నెటిజన్స్ తెగ సెర్చ్ చేస్తున్నారు. 27 అక్టోబర్ 1997న ఢిల్లీలోని ఒక మధ్యతరగతి ఒడియా కుటుంబంలో జన్మించింది ఈ అమ్మడు. ఢిల్లీ పోలీస్ పబ్లిక్ స్కూల్‌లో పాఠశాల విద్యను అభ్యసించి, ఆపై మాస్టర్స్ కోసం ఢిల్లీ విశ్వవిద్యాలయంలో చేరింది.2019లో, రితిక ఢిల్లీ టైమ్స్ ఫ్రెష్ ఫేస్ సీజన్ 12 గెలుచుకుంది. ఆ తర్వాత మోడలింగ్ ప్రపంచంలోకి అడుగుపెట్టింది. 2022లో విశ్వక్ సేన్ నటించిన అశోకవనంలో అర్జున కళ్యాణం సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది. మొదటి సినిమాతోనే నటిగా మంచి మార్కులు కొట్టేసింది. 2019లో, రితిక ఢిల్లీ టైమ్స్ ఫ్రెష్ ఫేస్ సీజన్ 12 గెలుచుకుంది. ఆ తర్వాత మోడలింగ్ ప్రపంచంలోకి అడుగుపెట్టింది. 2022లో విశ్వక్ సేన్



నటించిన అశోకవనంలో అర్జున కళ్యాణం సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది. మొదటి సినిమాతోనే నటిగా మంచి మార్కులు కొట్టేసిం2023లో హాయ్ నాన్న చిత్రంలో నాని కూతురి పాత్రలో కనిపించింది. ఇటీవల విడుదలైన తెలుగు ఫాంటసీ చిత్రం మిరాయ్‌లో కథానాయికగా కనిపించింది. ఇందులో విభ పాత్రలో అందం, అభినయంతో కట్టిపడేసింది. ఆమె నటనపై ప్రశంసలు కురిపిస్తున్నారు మేకర్స్. 2023లో హాయ్ నాన్న చిత్రంలో నాని కూతురి పాత్రలో కనిపించింది. ఇటీవల విడుదలైన తెలుగు ఫాంటసీ చిత్రం మిరాయ్‌లో కథానాయికగా కనిపించింది. ఇందులో విభ పాత్రలో అందం, అభినయంతో కట్టిపడేసింది. ఆమె నటనపై ప్రశంసలు కురిపిస్తున్నారు మేకర్స్.మిరాయ్ చిత్రంలో తేజ సజ్జా, మంచు మనోజ్,శ్రియ కీలకపాత్రలు పోషించారు. ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టిజి విశ్వప్రసాద్, కృతి ప్రసాద్‌లు నిర్మించారు. ఈ చిత్రంలో జయరామ్, జగపతి బాబు, రాజేంద్రనాథ్ జుట్షి, పవన్ చోప్రా ముఖ్య పాత్రలలో కనిపించారు. మిరాయ్ చిత్రంలో తేజ సజ్జా, మంచు మనోజ్,శ్రియ కీలకపాత్రలు పోషించారు. ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టిజి విశ్వప్రసాద్, కృతి ప్రసాద్‌లు నిర్మించారు. ఈ చిత్రంలో జయరామ్, జగపతి బాబు, రాజేంద్రనాథ్ జుట్షి, పవన్ చోప్రా ముఖ్య పాత్రలలో కనిపించారు.

# ఒకొక్కరికి ఇచ్చిపడేసిన నాగ్



బిగ్ బాస్ సీజన్ 9లో నిన్నటి ఎపిసోడ్ లో నాగార్జున హౌస్ మేట్స్ ను ఉతికి ఆరేశారు. బిగ్ బాస్ మొదలై ఈరోజుకు వారం. మొదటి వారం ఎలిమినేషన్ నేడు జరగనుంది. ఈ వారం నామినేషన్స్‌లో ఉన్నది శ్రష్ఠి వర్మ, ఫ్లోరా షైనీ, రీతూ చౌదరి, సంజనా గల్రానీ, తనూజా గౌడ, సుమన్ శెట్టి, రాము రాథోడ్, డీమన్ పవన్, ఇమ్మానుయేల్. వీరిలో శ్రష్ఠి వర్మ హౌస్ నుంచి ఎలిమినేట్ అయ్యిందని తెలుస్తుంది. ఈ అమ్మడు వచ్చిన వారం లో పెద్దగా ఎక్కడా కనిపించలేదు. అలాగే ఓటింగ్ లోనూ ఈ చిన్నదానికి తక్కువ ఓట్లు పడ్డాయి. దాంతో శ్రష్ఠి వర్మ హౌస్ నుంచి బయటకు వచ్చేస్తుందని తెలుస్తుంది. ఇదిలా ఉంటే శనివారం జరిగిన ఎపిసోడ్ లో కింగ్ నాగార్జున ఒకొక్కరికి ఇచ్చిపడేశారు. ముఖ్యంగా హరీష్, శ్రీజ దమ్ము, మనీష్..ముందుగా కెప్టెన్ అయిన సంజనను నాగ్ అభినందించారు. అలాగే కెప్టెన్ మాట ఎవరూ వినడం లేదు అని చెప్పుకొచ్చింది సంజన. ఆతర్వాత సంజనకు, ఫ్లోరా షైనీకి మధ్య జరిగిన దాని గురించి అడిగారు నాగ్. ఫ్రీబర్డ్ అన్న పదాన్ని ఫ్లోరా షైనీ తప్పుగా తీసుకుందని సంజన నాగ్ కు తెలిపింది. ఇక ఈ ఇద్దరి మధ్య గొడవను దాదాపు క్లియర్ చేశారు నాగ్. అంతే కాదు నాగ్ ముందే కన్నీళు కూడా పెట్టుకుంది సంజన. ఫ్లోరా బ్యాడ్ వర్డ్స్ యూజ్ చేసిందని గుర్తు చేస్తూ నాగ్ ముందు ఏడ్చేసింది సంజన.ఇష్యూ గురించి మాట్లాడారు. అందర్నీ నవ్వించాలనే అలా చేశా ఆతర్వాత వెళ్లి క్షమాపణ చెప్పా అని ఇమ్మానుయేల్ అన్నాడు. గుండు అంకుల్ అనే మాటని సరదాగా అన్నాడని హౌస్ లో ఎంతమంది అనుకుంటున్నారు అని అడిగారు నాగార్జున. దాంతో అందరూ చేతులు పైకిఎత్తారు. 'చూశావా హరీష్.. హౌస్‌లో ఉన్న వాళ్లే కాదు.. బయట ఆడియన్స్ కూడా అదే అనుకున్నారు. ఇమ్ము అలా చేసింది నవ్వించడానికే తప్ప బాడీ షేమింగ్ కాదు అని నాగ్ అన్నారు. దాంతో ఇమ్మానుయేల్ ఒక్కసారిగా ఏడ్చేశాడు. 'ఆడియన్స్ అంతా నీ పక్కనే ఉన్నారు.. నువ్వు చేసింది కరెక్ట్ అనుకుంటున్నారు. నువ్వు సరదాగా అన్నావ్ తప్పు.. రాంగ్‌గా అనలేదని జనం నమ్మారు.. నువ్వు ఇలాగే ఎంటర్ టైన్ చేస్తూ హ్యాపీగా ఉండు అని ఇమ్ముకు చెప్పాడు నాగ్. అయినా కూడా హరీష్ వితండవాదం చేయడానికి ప్రయత్నించాడు. నాగ్ చెప్తున్నా వినకుండా ఇమ్ముదే తప్పు అన్నట్టుగా మాట్లాడాడు హరీష్.

# నాని 'ది ప్యారడైజ్' నుంచి ఊహించని ట్విస్ట్


ఇటీవలే 'హిట్ 3'తో ఘన విజయం సాధించి, తనదైన శైలిలో దూసుకుపోతున్న నేచురల్ స్టార్ నాని, ఇప్పుడు మరో మాస్ అండ్ ఇంటెన్స్ డ్రామాతో ప్రేక్షకుల ముందుకు రానున్నాడు. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో 'ది ప్యారడైజ్' చిత్రం రూపొందుతుంది.. 2023లో వీరి కాంబినేషన్‌లో వచ్చిన 'దసరా' భారీ హిట్ సాధించడంతో, ఈ సినిమా మీద భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ మూవీలో నాని 'జడల్' అనే పాత్రలో కనిపించనున్నాడు. ఇప్పటికే విడుదలైన ఫస్ట్‌లుక్‌లో నాని రగ్డ్ అండ్ రా అవతారంలో కనిపించి అభిమానులను విశేషంగా ఆకట్టుకున్నాడు. ప్రస్తుతం హైదరాబాద్ శివార్లలో 30 ఎకరాల విస్తీర్ణంలో వేసిన భారీ స్లమ్ సెట్లో షూటింగ్ శరవేగంగా సాగుతోంది.ఈ చిత్రంలో విలన్‌గా డైలాగ్ కింగ్ మోహన్‌బాబు నటిస్తున్నట్టు గతంలో వార్తలు వచ్చాయి. కానీ మేకర్స్ ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. అయితే తాజాగా, తన ప్రాజెక్ట్ కి సంబంధించిన ప్రెస్‌మీట్‌లో పాల్గొన్న మంచు లక్ష్మి, తన తండ్రి మోహన్‌బాబు 'ది ప్యారడైజ్'లో కీలక పాత్రలో నటిస్తున్నారని చెప్పేసింది. ఈ విషయం బయటకు వచ్చిందో లేదో తెలియదు కానీ చెప్పేస్తున్నా. 'ది ప్యారడైజ్'లో నాన్న గారు నటిస్తున్నారు. ఈ






వయసులోనూ ఆయన ఇంత కష్టపడడం చూస్తే ఆశ్చర్యం వేస్తోంది. తన తొలి సినిమాలా భావించి ఆ పాత్ర కోసం ఎంతో డెడికేషన్ చూపిస్తున్నారు అని మంచు లక్ష్మీ పేర్కొంది.ఇక మోహన్‌బాబు పాత్రతో పాటు మరో పెద్ద అప్‌డేట్ ఇండస్ట్రీలో చక్కర్లు కొడుతోంది. మెగాస్టార్ చిరంజీవి ఈ సినిమాలో ఓ స్పెషల్ క్యామియోలో కనిపించనున్నారనే వార్తలు బలంగా వినిపిస్తున్నాయి. ఓ స్లమ్ బ్యాక్‌డ్రాప్‌లో వచ్చే కీలక సన్నివేశంలో చిరంజీవిని చూపించాలనే ఆలోచనతో దర్శకుడు శ్రీకాంత్ ఓదెల కథ రాసుకోగా, అది ఇటీవల చిరంజీవిని కలిసి వినిపించగా, ఆయన వెంటనే ఓకే చేసినట్టు సమాచారం. త్వరలోనే ఆయన సెట్స్ లోకి అడుగుపెట్టనున్నట్లు టాక్. అయితే ఇప్పటికీ మేకర్స్ మాత్రం ఈ విషయం పై అధికారిక ప్రకటన ఇవ్వలేదు. అయితే ఓదెల చిరంజీవి కాంబినేషన్‌లో ఓ సినిమా కూడా త్వరలో ప్రారంభం కానుండటంతో ఈ మల్టీ స్టారర్ స్పెషాలిటీపై ఆసక్తి మరింత పెరిగింది.

# రవితేజ కూతురు ఇప్పుడు ఎలా ఉందో చూశారా



మాస్ మహారాజ రవితేజ చాలా కాలంగా హిట్ కోసం ఎదురుచూస్తున్నాడు. బ్యాక్ టు బ్యాక్ హిట్స్ సినిమాలు చేస్తున్నా కూడా అవి ప్రేక్షకులను ఆకట్టుకోలేకపోతున్నాయి. అయినా కూడా రవితేజ వెనకాడకుండా సినిమాలు చేస్తూనే ఉన్నారు. ధమాకా సినిమా తర్వాత ఆ రేంజ్ హిట్ కోసం రవితేజ ఫ్యాన్స్ ఎదురుచూస్తున్నారు. ఇక ఇప్పుడు మాస్ జాతర సినిమాతో ప్రేక్షకులు అలరించడానికి రెడీ అవుతున్నాడు మాస్ రాజా.. ఈ సినిమాలో రవితేజకు జోడీగా శ్రీలీల నటిస్తుంది. తాజాగా ఈ సినిమా నుంచి టీజర్ విడుదల చేశారు. ఈ టీజర్ లో రవితేజ డబుల్ ఎనర్జీతో కనిపిస్తున్నారు.స్టార్ హీరో సినిమాలో సాయి పల్లవి.. ఆ హీరోయిన్‌ను తీసేసి మరి ఈ అమ్మడిని ఒకే చేశారా.?ఫ్యాన్స్ రవితేజను ఎలా చూడాలనుకుంటున్నారో ఈ సినిమాలో ఆయన అలా కనిపిస్తున్నారు. కాగా మరోసారి రవితేజ పోలీస్ పాత్రలో నటిస్తున్నారు. ఇటీవల విడుదలైన టీజర్ లో యాక్షన్ సీన్స్ తోపాటు రవితేజ మార్క్ కామెడీ కూడా కనిపిస్తుంది. అలాగే రాజేంద్ర ప్రసాద్ ఈ సినిమాలో కీలక పాత్రలో కనిపించనున్నారు. రవితేజ, రాజేంద్ర ప్రసాద్ కాంబో సీన్స్ అదిరిపోయేలా కనిపిస్తున్నాయి. మాస్ జాతర సినిమాను సితార ఎంటర్టైన్మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నారు. భాను భోగవరపు ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఇదిలా ఉంటే రవితేజ కూతురు గురించి సోషల్ మీడియాలో కొన్ని వైరల్ అవుతున్నాయి.శ్రీదేవి తర్వాత అంత అందగత్తె.! కానీ ఇప్పుడు ఇలాకేరాఫ్ కంచరపాలెం సలీమా ఇప్పుడు ఎలా ఉందో తెలుసా.? ఆమె బ్యాగ్రౌండ్ తెలిస్తే ఫ్యూజులు ఎగురుతాయిరవితేజ కూతురు పేరు మోక్షద భూపతి రాజు. బయట పెద్దగా కనిపించని మోక్షద ఫోటోస్.. ఇప్పుడు నెట్టింట అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. మోక్షద త్వరలోనే సినిమాల్లోకి వచ్చే ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తోంది. కానీ కథానాయికగా కాకుండా నిర్మాతగా సినీరంగంలోకి ఎంట్రీ ఇవ్వనుందట. తండ్రి బ్యానర్ ఆర్ టీ టీమ్ వర్క్స్ కాకుండా కొత్తగా మరో బ్యానర్ స్టార్ట్ చేసి సినిమాలను నిర్మించాలనుకుంటుందట. ప్రస్తుతం మోక్షద సితార సంస్థలో చేరి ప్రొడక్షన్ మెళకువలు నేర్చుకునే పనిలో ఉందని టాక్.

# హీరో శ్రీకాంత్ కూతురు మేధ ఇప్పుడేం చేస్తుందో తెలుసా

టాలీవుడ్ ఇండస్ట్రీలో ఎన్నో సూపర్ హిట్ చిత్రాలతో తనదైన ముద్ర వేశారు హీరో శ్రీకాంత్. లవ్, ఫ్యామిలీ డ్రామాలతో జనాలను ఆకట్టుకున్నారు. అప్పట్లో వరుస హిట్లతో సత్తా చాటారు. ఇప్పుడు సహాయ నటుడిగా రాణిస్తున్నారు. యంగ్ హీరోల చిత్రాల్లో క్యారెక్టర్ రోల్స్, విలన్ రోల్స్ పోషిస్తున్నారు. మరోవైపు శ్రీకాంత్ తనయుడు రోషన్ హీరోగా తెరంగేట్రం చేశారు. నటుడిగా విమర్శకుల ప్రశంసలు అందుకున్నారు. ప్రస్తుతం రోషన్ సరైన బ్రేక్ కోసం ఎదురుచూస్తున్నారు. తక్కువ సమయంలోనే తనకంటూ మంచి క్రేజ్ సంపాదించుకున్నారు రోషన్.ఇదిలా ఉంటే.. ఇప్పుడు శ్రీకాంత్ తనయ మేధా గురించి తెగ సెర్చ్ చేస్తున్నారు జనాలు. ప్రస్తుతం ఆమె ఏం చేస్తుందో తెలుసుకోవడానికి ఆసక్తి చూపిస్తున్నారు. కొన్ని రోజుల క్రితం తన ఫ్యామిలీతో కలిసి తిరుమలకు వెళ్లారు శ్రీకాంత్. ఆ సమయంలో అందరి దృష్టిని ఆకర్షించింది మేధ. చీరకట్టులో సింపుల్ లుక్ లోనే ఎంతో అందంగా కనిపించింది. దీంతో ఆమె హీరోయిన్లకు మించిన అందంతో





కట్టిపడేస్తుందని కామెంట్స్ చేశారుఅయితే మేధా ప్రస్తుతం గ్రాడ్యుయేషన్ 4వ సంవత్సరం చేస్తుందని సమాచారం. తాను విదేశాల్లో చదువుకుని ఉద్యోగం చేస్తుందట. సినిమాల్లోకి రావాలనే ఆసక్తి.. నటించాలనే ఇంట్రెస్ట్ తనకు లేవట. గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన తర్వాత సినిమా గురించి ఆలోచించనుందట. మేధ చిన్నప్పుడే నృత్యం నేర్చుకుంది. అలాగే ఆమె బాస్కెట్ బాల్ క్రీడాకారిణి. ఆమె జాతీయ స్థాయి బాస్కెట్‌బాల్ పోటీల్లో పాల్గొంది

# అరుణాచలంలో రజినీకాంత్ ని కాదు



సక్సెస్ అంటే స్విగ్గీలో పెట్టిన ఆర్డర్ కాదు వెంటనే రావడానికి.. దానికోసం ఎంతో పట్టుదల, కృషి అన్నింటికీ మించి ఓర్పు ఉండాలి. ఒక బిజినెస్ మ్యాన్‌గా ఇండస్ట్రీలో ఎదగాలంటే ఓర్పు కచ్చితంగా ఉండాలి. ఎన్ని అవమానాలు, అడ్డంకు లు వచ్చినా ఎదుర్కోవాలి. అవన్నీ ఎదుర్కొని ఇన్నాళ్లకు ఆ సక్సెస్ ను అందుకున్నాడు నిర్మాత టీజీ విశ్వప్రసాద్ .పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పెట్టిన దగ్గర నుంచి ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొ ంటూనే వస్తున్నాడు. పెద్ద పెద్ద స్టార్స్‌తో సినిమాలు తీసినా విజయం మాత్రం దక్కలేదు. చివరకు మిరాయ్‌తో ఆ విజయాన్ని అందుకున్నాడు విశ్వ ప్రసాద్. ఇక మిరాయ్ సక్సెస్ మీట్ లో టీజీ విశ్వ ప్రసాద్ ఇన్నాళ్లు పడిన బాధను మొత్తం వెళ్లగ క్కాడు. చురకలు పెట్టాల్సిన వాళ్లకు గట్టిగా పెట్టా డు. ట్రోల్స్ కు సమాధానం చెప్పాడు. పీపుల్ మీడి యా నుంచి వచ్చిన ప్రతి సినిమా ఫ్లాప్ అవుతు ంటే.. సోషల్ మీడియాలో ఆయనపై మీమ్స్ వేశారు.